# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

మంగళవారం 27, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు


## ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి

**అధికారులంతా పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**సమీక్ష సమావేశంలో కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ప్రభాతవార్త: మార్చి 3, 4, 5 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి ఒక్క చిన్నారికి వైద్య సిబ్బంది పోలియో చుక్కలు వేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.



2లో...

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

- పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు
- ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18 పరీక్ష కేంద్రాలు
- కేంద్రాల్లోకి సెల్‌ఫోన్‌లు, ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదు
- పరీక్షలు రాయనున్న మొదటి సంవత్సరం 4,609, సెకండ్ ఇయర్ 3,934 మంది విద్యార్థులు

సిరిసిల్ల బ్యూరో, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త: జిల్లాలో ఇంటర్ పరీక్షల సందడి నెలకొంది. 28 నుంచి వచ్చే నెల మార్చి 19 వరకు పరీక్షలు జరుగనున్నాయి. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. పరీక్షలకు సంబంధించి ఇప్పటికే హాల్‌టిక్కెట్లు అందుబాటులో ఉంచారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు.



2 లో..



2 లో..

## విచారణల పేరుతో కాలయాపన

**మంథని అంగన్‌వాడీ కార్యాలయంలో ఏం జరుగుతుంది ?**

**సిడిపివో సూపర్‌వైజర్ల మధ్య పొడచూపిన విభేధాలు**

**పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారం పరుల పాలు**

మంథని - ప్రభాతవార్త: మంథని ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో రోజుకోక అధికారి విచారణ చేయటంతో పాటు సిడిపివో సూపర్‌వైజర్ల మధ్య ఉన్న విభేధాలతో ఇంటిగుట్టు రచ్చకీడ్చినట్లుగా ప్రాజెక్టు కార్యాలయంలో జరిగిన అవినీతి బాగోతాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల అర్జీలను స్వీకరించారు.

2 లో..

## మిషన్ భగీరథ లీకేజీతో నీళ్లు వృధా



2 లో..

చిగురుమామిడి, ప్రభాతవార్త: చిగురుమామిడి మండలం కొండాపూర్‌లో మిషన్ భగీరథ లీకేజీలతో వాటర్ వృధాగా పోతున్న విషయం తెలిసిందే. అయితే ఇట్టి లీకేజీల మరామ్మతు పనుల్లో తగిన నాణ్యత పాటించకపోవడం వలన తరువాత కొద్ది రోజులకే మళ్ళీ లీక్ పునరావృత్తం కావడం జరుగుతుందని వివిధ గ్రామాల ప్రజలు ప్రభాత వార్త ద్వారా ఆరోపిస్తున్నారు.

# రేపటి నుంచి ఇంటర్ పరీక్షలు

మొదటి పేజీ తురువాయి..

పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష సమయానికంటే గంట ముందే విద్యార్థులు కేంద్రాల్లోకి చేరుకోవాలి. పరీక్ష కేంద్రాల్లోకి సెల్ పోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను నిషేదించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 4,609, సెకండ్ ఇయర్ విద్యార్థులు 3,934 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 28 నుంచి వచ్చే నెల మార్చి 19 దాకా నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు మొదలై మద్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగనున్నాయి. జిల్లాలో మొత్తం 18 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర , సెస్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల , ప్రభుత్వ జూనియర్ కళాశాల కోనరావుపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇల్లంతకుంట, ప్రభుత్వ జూనియర్ కళాశాల వేములవాడ, ప్రభుత్వ జూనియర్ కళాశాల చందుర్తి, ప్రభుత్వ జూనియర్ కళాశాల రుద్రంగి, ప్రభుత్వ జూనియర్ కళాశాల గంభీరావుపేట, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముస్తాబాద్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్లారెడ్డిపేట, టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల బద్దెనపల్లి, శ్రీ కృష్ణదేవరాయ జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాల, రాచర్ల జూనియర్ కళాశాల గొల్లపల్లి, సాయి శ్రీ జూనియర్ కళాశాల సిరిసిల్ల, పవిత్ర జూనియర్ కళాశాల వేములవాడ, వివేకానంద జూనియర్ కళాశాల వేములవాడ, సుమిత్ర శ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల వేములవాడలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్ అమలు చేయనున్నారు. అలాగే పరీక్ష కేంద్రాల సమీపంలో ఉదయం 9 గంటల నుంచి మద్యాహ్నం 12 గంటల వరకు జిరాక్స్ దుకాణాలు మూసివేయాలని పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌పోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురావద్దని అధికారులు తెలిపారు. పరీక్షల పర్యవేక్షణకు వివిద శాఖల అధికారులతో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు. డిఈఓలు ఇద్దరు, చీఫ్ సూపరిండెంట్‌లు 18, డిపార్ట్‌మెంటల్ అధికారులు 18, అదనపు చీఫ్ సూపరిండెంట్‌లు 7, సిట్టింగ్ స్క్వాడ్ ఇద్దరు, ఫ్లయింగ్ స్క్వాడ్ ముగ్గురు, కస్టోడియన్స్ ముగ్గురిని నియమించారు.



**విద్యార్థుల్లో ఒత్తిడి దూరం చేసేందుకు టెలీ మానస్..** ఇంటర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని, భయాన్ని దూరం చేసేందుకు టెలీ మానస్ అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టింది. రెండు టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నంబర్లు 14416, 1800914416 అందుబాటులో ఉంచింది. జిల్లాలో సైతం ఒక హల్ప్ లైన్ కేంద్రాన్ని అధికారులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని విద్యార్థుల కోసం 9440599965 నంబర్‌ను అందుబాటులో ఉంచారు.

**పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి...**

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి మోహన్**

ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలి, పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ పకడ్బందీ ఏర్పాట్లు చేశాం. విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండ ప్రశాంతంగా పరీక్షలు రాయాలి. గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు రావాలి. సెల్‌పోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలను కేంద్రాలలోకి అనుమతించరు.

# విచారణల పేరుతో కాలయాపన

మొదటి పేజీ తురువాయి..

మంథని సిడిపివో పద్మశ్రీ మంథనిలో గత కొన్ని సంవత్సరాల నుండి కొనసాగుతుండటంతో ఇక్కడి క్షేత్రస్తాయిలోని అంగన్‌వాడీ కేంద్రాల పనితీరు, సూపర్‌వైజర్ల పనితీరుపైన అమెకు పూర్తిస్థాయిలో అవగాహన ఉంది ఈనేపథ్యంలోనే సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లతో గతంలో సత్సంబంధాలు కొనసాగగా కిందిస్థాయి నుండి వాటాల రూపంలో జేబులు నింపుకున్నారు. దీనిలో కొంతమంది సూపర్‌వైజర్ల పాత్ర కూడ ఉంది. అదేవిధంగా కార్యాలయంలో పనిచేసే కొంతమంది వ్యక్తుల చేతివాటం కూడ ఉంది. ఇదిలా ఉండగా ఒక సూపర్‌వైజర్ నెల రోజులు విధుల్లోకి రాకున్నను ఆమె జీతం చేసి ఇచ్చినట్లుగానే తమకు కూడ ఇవ్వాలని మరికొంత మంది సూపర్‌వైజర్లు సిడిపివోను కోరటంతో దానికి సిడిపివో అంగీకరించకపోవటంతో ఆమెపైన కోపంతో ఏకంగా జిల్లా కలెక్టర్‌కు సిడిపివో పైన ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో జిల్లా అధికారి తొలుత విచారణ జరుపగా సదరు అధికారి సిడిపివోను కాపాడేప్రయత్నం చేస్తున్నాడనే ఆరోపణలు వచ్చాయి. దీనితో రీజినల్ జాయింట్ డైరక్టర్ ద్వార మరోసారి విచారణ జరిపించారు. ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే పౌష్టికాహారం పక్కదారి పడుతుందని అదేవిధంగా ఎం యాప్ ట్యాంపరింగ్ ద్వార ఇష్టారాజ్యంగా పౌష్టికాహారంతో పాటు గుడ్లు,కందిపప్పు, నూనెలు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతునా న్నయని ఆర్‌జెడి విచారణలో తేలింది. వీటి వెనుక అంగన్‌వాడీ టీచర్లకు మద్దతుగా కొంతమంది సూపర్‌వైజర్లు ఉండటంతో పాటు సూపర్‌వైజర్లకు మద్దతుగా సిడిపివో ఉండి ఈ బ్లాక్ మార్కెట్ దందాను నడిపిస్తున్నారని విచారణలో తేలినట్లు తెలిసింది. మంథని ప్రాంతంలోని కొన్ని హోటళ్లకు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా అయ్యే కందిపుప్ప, నూనె తరలిపోతున్నా పట్టించుకునే వారు లేరు. ప్రస్తుతం ఆర్‌జెడి విచారణలో పూర్తిస్థాయిలో వివరాలు సేకరించి రాష్ట్ర కమీషనర్‌కు నివేదించనున్నారు. ఈ విచారణలో నైనా అసలైన దోషులు బయటపడుతారో లేదో చూడాలి.



**- అన్ని తానై నడిపిస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి ?**

మంథని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాయంలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉదో య్యగి అన్ని తానై నడిపిస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. యాప్ ట్యాంపరింగ్‌తో పాటు అంగన్‌వాడీ టీచర్లు, సూపర్‌వైజర్లు నిర్వహించే పనులు కూడ ఇతనే చేస్తున్నాడని వారి పనులు చేసిందుకు అతనికి వాటాలు సైతం ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. గతంలో సిడిపివోతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగికి సత్సంబంధాలు ఉండగా మద్యలో విభేదాలు రావటంతో సిడిపివో చేసిన అవినీతిని ఒక్కొక్కటిగా అతనే బయటపెడుతున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇతనికి కొంతమంది సూపర్‌వైజర్లు మద్దతు ఉండటంతో అంగన్‌వాడీ ప్రాజెక్టు కార్యాలయంలో అన్ని తానై నడిపిస్తున్నారు. అవుట్‌సోర్సింగ్ ఉద్యోగి తన విధులతో పాటు సూపర్‌వైజర్ల విధులు అప్పుడప్పుడు సిడిపివోకు సంబంధించిన కార్యాలయం పనులను చేయటంతో అతనికి అంగన్‌వాడీ కేంద్రాల నుండి కార్యాలయం సూపర్‌వైజర్ల వరకు నెల వారి మామూళ్లు అందుతున్నాయని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు మరింత లోతుగా విచారణ జరుపుతే పూర్తిస్థాయిలో అవినీతి బయటపడే అవకాశాలు ఉన్నాయి.



# మిషన్ భగీరథ లీకేజీతో నీళ్లు వృధా

మొదటి పేజీ తురువాయి..

పై చిత్రంలో చూడండి కొండాపూర్ గ్రామంలో ప్రధార రహదారి పక్కన సోమవారం రోజున మిషన్ భగీరథ లీకేజీ వలన నీరు వృధాగా పోతున్న దృశ్యం ప్రభాత వార్త కెమెరాకు చిక్కడంతో క్లిక్ అనిపించడం జరిగింది. ఇండ్ల మధ్యలోకి నీరు రావడం వలన ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మిషన్ భగీరథ అధికారులు త్వరగా స్పందించాలని వారు కోరుతున్నారు.

# ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

మొదటి పేజీ తురువాయి..



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి, ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలను సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారిచే ఆర్థిక అక్షరాస్యతపై రూపొందించిన పోస్టర్లను, ఆర్థిక అంశాల అవగాహనకై సందేహాలు నివృత్తి చేస్తే పుస్తకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# ప్రతి ఒక్క చిన్నారికి పోలియో చుక్కలు వేయాలి



సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాతతో పాటు వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పల్స్ పోలియో కార్యక్రమం 100 శాతం విజయవంతం అయ్యేలా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పల్స్ పోలియో కార్యక్రమంలో ఏ ఒక్క చిన్నారిని వదలకుండా అందరికీ పోలియో చుక్కలు వేయించాలని అధికారులకు సూచించారు. పట్టణాలు, గ్రామాల్లో ఈ కార్యక్రమంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించానలి పేర్కొన్నారు. అందరి సహకారంతోనే కార్యక్రమం విజయవంతమవుతుందని తెలిపారు. జిల్లాలో 89,273 మంది 0-5 సంవత్సరాలలోపు చిన్నారులు ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 545 పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేశామని, అర్బన్ ప్రాంతాల్లో 150 గ్రామీణ ప్రాంతాల్లో 395 కేంద్రాలను ఏర్పాటు చేశామని చెప్పారు. రైల్వే స్టేషన్లు, ఆర్టీసీ బస్టాండ్‌లలో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కరీంనగర్‌తో పాటు పట్టణ ప్రాంతాల్లో ఈ కార్యక్రమం అధిక శాతం విజయవంతం అయ్యేలా చూడాలని, దీనిపై అవగాహన కల్పించాలని సూచించారు. వైద్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పోల్స్ పోలియో కార్యక్రమాన్ని 100 శాతం పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ వైద్యాధికారి జువేరియా, డిఐఓ సాజిత హత హరి, డబ్ల్యూహెచ్‌వో కన్సల్టెంట్ అథల్ నిగామె, డీఈఓ జనార్ధన్‌రావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సఖి అడ్మినిస్టేటర్ లక్ష్మి, డీఎం అండ్ హెచ్‌క్ష డెమో రంగారెడ్డి, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్ ఎదుట సీపీఐ ధర్నా

**కలెక్టరేట్(మట్టెవాడ), ఫిబ్రవరి 26 ప్రభాతవార్త :**

రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని పార్లమెంట్ ఎన్నికలలో గద్దె దించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సీపీఐ వరంగల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఏకశిల పార్క్ నుంచి కలెక్టరేట్ వరకు సీపీఐ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రజలపై పెనుభారం మోపే విధంగా నిత్యావసర వస్తువుల ధరలను భారీగా పెంచి కార్పోరేట్లకు, పెట్టుబడిదారులకు లక్షలకోట్ల రాయితీలు కల్పించారని, ఇలాంటి ప్రజా రైతుల, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడిన మోడీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో ఇంటికి సాగనంపుతామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శులు షేక్‌భాష్‌మియా, పనాసప్రసాద్, జిల్లానాయకులు గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, గుండె బద్రి, జన్నురవి, ల్యాదెళ్ల శరత్, కండెనర్సయ్య, యాకూబ్, సుధీర్, రాజు, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

# నప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలి : ఎంపిపి

**వీణవంక, ప్రభాత వార్త:**

గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి అన్నారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలోని ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి గణేష్ ను ఎంపిటిసి రాంచందర్



ను నిలదీయగా, మామిడాలపల్లి, లస్మక్కపల్లి నీటి సమస్యను తీర్చాలని ఎంపిటిసి రజితలు ప్రశ్నించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి త్రాగునీటి ఎద్దడిని తీర్చడానికి కోటి రూపాయలు కేటాయించారని, గ్రామాల్లో తాగు నీటి ఎద్దడిని తీర్చడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సూచన మేరకు పనులు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో తహశీల్దార్ తిరుమల రావు, మండల పరిషత్ అధికారి ప్రభాకర్, ఎంపిటిసి సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి ఎద్దడి నివారణకై ముందస్తు సమీక్ష సమావేశం

**స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, పంపు ఆపరేటర్లకు సూచనలు**

**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని పదిహేడు గ్రామాలకు రానున్న వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి నివారణకై తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, పంచాయితీ కార్యదర్శులు, పంపు ఆపరేటర్లతో సోమవారం రోజున మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన ముందస్తు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ గ్రామాల్లో త్రాగునీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా, నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో నీటిని అందించాలన్నారు. గ్రామాల్లో నీటిని వృధా చేయకుండా పంపు ఆపరేటర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, నీటి పంపిణీ విషయంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకురావాలన్నారు. మంచినీటి ట్యాంకులను నిత్యం శుభ్రంగా ఉంచాలని, పరిమితి ప్రకారం ట్యాంకుల్లో నీటిని నింపి వీధుల వారిగా నీటిని వదలాలని, చివరి ఇంటి వరకు నీటిని అందించాలని, నల్లా కనెక్షన్‌లకు ఆన్ ఆఫ్ బిగింపులను అమర్చేలా చూడాలని ఎంపిడీఓ మధుసూదన్ పంపు ఆపరేటర్లకు సూచించారు. నీటి సరఫరా విషయంలో పంచాయితీ కార్యదర్శులకు సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. ాడకుండా టైమ్ లిమిట్ పెట్టాలని, ఎప్పుడు పడితే అప్పుడు బోర్లు వాడకుండా చూడాలన్నారు. వివిధ గ్రామాల్లో



నీటి పంపిణికి సంబంధించిన పలు సమస్యలను అధికారుల దృష్టికి వైస్ ఎంపిపి బేతి రాజిరెడ్డి, ఎంపిటీసీలు మిట్టపల్లి మల్లేశం, పెసరి జమునలు తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇప్ప నరేందర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వినయ్‌సాయి, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఎంపిడీఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీపాద రావు జయంతిని అధికారికంగా ప్రకటించడంపై కాంగ్రెస్ నేతల హర్షం



**ముత్తారం, ప్రభాతవార్త.**

స్వర్గీయ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి వేడుకలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ప్రకటన చేయడంపై ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మాట్లాడారు. శ్రీపాద రావు మంథని నియోజక వర్గంతోపాటు రాష్ట్రాభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని అన్నారు. అలాంటి మహనీయుని జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేందుకు ప్రకటన చేయడంపై హర్షం ప్రకటించారు. అంతేగాకుండా ఎన్ఆర్ఇజిఎస్ నిధుల నుంచి 6 కోట్ల రూపాయల నిధులతో సిసి రోడ్లను ముత్తారం మండలానికి మంజూరు చేయడం పట్ల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన సింగల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావుకు పార్టీ కార్యాలయంలో శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, కాంగ్రెస్ నాయకులు గాదం శ్రీనివాస్, బుచ్చం రావు, కోల విజయ్ గౌడ్, ఎడవేన సంపత్ తదితరులున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**ముస్తాబాద్, ప్రభాతవార్త.**

ముస్తాబాద్ మండలంలోని కెజిబివి, టిఎస్ఎంఎస్, జడ్పిహెచ్ఎస్, అన్ని ప్రైవేట్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు స్ట్రేస్ మెనేజ్ మెంట్ అండ్ అవైర్నేస్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. సైక్యార్టిస్ట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ గీతాంజలి ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహణ కల్పించారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులు ఆందోళనకు, ఒత్తిళ్లకు గురి కావద్దని, తరగతి గదుల్లో ఉపాధ్యాయులు బోధించిన వాటిని ప్రశాంతంగా పరీక్షల్లో వ్రాయాలని సూచించారు. కార్యక్రమంలో ఎఎన్ఎం మణెమ్మ, ఆశా వర్కర్లు జ్యోతి, వకుల, పోలీసు శాఖ, వైద్య, పాల్గొన్నారు.

## పాముకాటుతో ఆవు మృతి



**గంభీరావుపేట, ప్రభాతవార్త:**

గంభీరావుపేట మండలం ముస్తాఫనగర్ గ్రామానికి చెందిన కొక్కు వెంకటి అనే రైతు ఆవు సోమవారం పాముకాటుకు గురయింది. ఎప్పటి మాదిరిగా పొలం వద్ద ఉన్న ఆవు పాముకాటుకు గురయి మృతి చెందినట్లు తెలిపారు. పొట్టతో ఉన్న ఆవు పాముకాటుతో మృతిచెందడంపై రైతు కుటుంభికులు రోదిస్తు విలపించారు. దాదాపు రూ. 40వేల విలువ గల ఆవు మృతిచెందగా ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరారు.

## బిజెపితోనే దేశాభివృద్ధి
## మోడీని మరోసారి ప్రధానమంత్రిగా చేద్దాం

**ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

బిజెపి పాలనలోనే భారతదేశ అభివృద్ధి జరుగుతుందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు.భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ చేపట్టిన విజయ సంకల్ప యాత్రలో భాగంగా జగిత్యాల నియోజకవర్గం కల్లెడ నుండి బయలు దేరి పట్టణంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్య అతిథులు ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ప్రసంగించారు.సందర్భంగా మాట్లాడుతూ బారతదేశ అభివృద్ధి చెందాలంటే మరోసారి బిజెపి ప్రభుత్వమే అధికరణకు రావాలని అందులో భాగంగానే ప్రతి ఒక్కరు బిజెపి మద్దతు తెలిపి మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జీ డా.భోగ శ్రావణి,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## స్నేహితుడి కుటుంబానికి ॥వేలు ఆర్థిక సహాయం అందజేత



**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం గూడూరు గ్రామానికి చెందిన శ్రావణ్ కుమార్ సిఆర్‌పిఎఫ్ జవాన్ ఇటీవలే ప్రమాదవశాత్తు రైలు కిందపడి మృతి చెందగా 2003 - 2004 విద్యా సంవత్సరం పదవ తరగతి శ్రావణ్ తోటి స్నేహితులు శ్రావణ్ కుటుంబ సభ్యులకు 11వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. శ్రావణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రావణ్ కుమార్ కుటుంబానికి వారి సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తల్లిదండ్రులకు మనో ధైర్యాన్ని కల్పించారు. శ్రావణ్ తో గడిపిన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకున్నారు. అతని మరణం పట్ల బాధాకరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 2003 - 04 పదవ తరగతి విద్యార్థులు, కుటుంబీకులు పాల్గొన్నారు.

## క్లాస్‌మెట్ కుటుంబానికి అండగా నిలిచిన ఆనాటి తరగతి విద్యార్థులు



**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అజ్జుమియా వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యుల ద్వారా సమాచారం అందుకున్న 1995 - 96 బ్యాచ్ కు చెందిన ఆనాటి విద్యార్థులు ఎండి. సాహెబ్ హుస్సేన్, కర్ర కుమార్ రెడ్డి, తాటిపాముల శ్రీనివాస్, గట్టు వీరస్వామి, పైడిమల్ల శ్రీనివాస్, కె. కుమారస్వామి, సురేంష్ లు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 20 వేల రూపాయలను మృతుని కుటుంబానికి అందించి అండగా నిలిచారు.

## బ్రాహ్మణపల్లిలో వైభవంగా బొడ్రాయి ప్రతిష్ట

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం బొడ్రాయితో పాటు గ్రామ దేవతల ప్రతిష్ట వైభవంగా జరిగింది. గత రెండు రోజులుగా బొడ్రాయి, గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం వేద పండితుడు జగదీశ్వర శర్మ బృందం ఆధ్వర్యంలో పూజలు కొనసాగగా మూడవ రోజైన సోమవారం వందలాది భక్తుల నడుమ వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించి భూ లక్ష్మి, మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ తల్లి విగ్రహాలను ప్రతిష్టించారు. బ్రాహ్మణపల్లి గ్రామంలో సోమవారం గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం అనంతరం సాయంత్రం గ్రామంలోని మహిళలంతా నెత్తిన బోనాలను ఎత్తుకొని డప్పుచప్పుళ్ళు మధ్య గ్రామ చివర గల పోచమ్మ గుడి వద్దకు చేరుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకుని నైవేద్యాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కర్ర విజయ భగవాన్ రెడ్డి, మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, మాజీ ఉప సర్పంచ్ రెడ్డి శరత్ రెడ్డి తో పాటు ఉత్సవ కమిటి సభ్యులు రాజయ్య, ముడికే కుమార్, అమ్ముల రాజు, గాజుల రామ్ తో పాటు పాల్గొన్నారు.

# భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకే తెలిసేలా చేసింది మోదీ : ఎంపీ

**ప్రపంచ దేశాలకు భారత్ విశ్వగురువు**
**రాముడు కావాలా.. రాహుల్ ఖాన్ కావాలో నిర్ణయించుకోండి : ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి**

కోరుట్ల/మెట్‌పల్లి, ప్రభాతవార్త

కరోనా మహమ్మారి విలయ తాండం చేస్తున్న సమయంలో సుమారు వంద దేశాలకు వ్యాక్సిన్స్ పంపి భారత ఖ్యాతిని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసింది, భారతను విశ్వగురువుగా పరిచయం చేసింది ప్రధానమంత్రి మోదీయని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి అన్నారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రజా సంకల్ప యాత్ర సోమవారం కోరుట్లకు చేరుకోగా, స్థానిక బస్టాండ్ వద్ద స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి మాట్లాడుతూ మైనార్టీలకు షాదీముబారక్, మైనార్టీ పాఠశాలల్లో విద్యార్థులు చదువుకోవడానికి కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూరుస్తుందని, మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తున్న మోదీని ముస్లీంలు మరిచిపోవద్దన్నారు. తెలంగాణ ఉద్యమంలో 14వందల మందిని పొట్టపెట్టుకున్న దొర కేసీఆర్ అయితే, దేశాన్ని విడగొట్టింది కాంగ్రెస్ కాదా అని దుయ్యబట్టారు. ఉత్తర తెలంగాణకు నిధులు కేటాయింపులో వివక్ష చూపితే సాహించేది లేదని, మరో ఉద్యమానికి



సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. భారతదేశ భవిష్యత్తు బాగుండాలంటే మరోసారి మోదీ ప్రభుత్వం రావాలని, కాశ్మీర్‌లోని 370ఆర్టికల్ తీసివేసినపుడు కాంగ్రెస్, బీఆర్ఎస్ వాళ్లు దేశం అల్లకల్లోలం అవుతుందని కాంగ్రెస్ వాళ్లు ప్రజలకు కల్లబొల్లి మాటలు చెబుతూ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. వాళ్లు అనుకున్న విధంగా దేశంలో ఏం జరుగలేదని, 370ఆర్టికల్ తెచ్చి కాశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగంగా చేసినందుకు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించాలన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎంతో ప్రయత్నం చేస్తున్నారని, దేశంలో మూడోసారి మోదీ ప్రభుత్వం అధికారం చేపట్టబోతుందన్నారు.

**రాముడు కావాలా.. రాహుల్ ఖాన్ కావాలో నిర్ణయించుకోండి : ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి**

రాముడు కావాలా.. రాహుల్ ఖాన్ కావాలో ప్రజలు నిర్ణయించుకోవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి అన్నారు. బీజేపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టి విజయ సంకల్ప యాత్రలో భాగంగా పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిందని, మోదీ ప్రజల కోసం రోజుకు 18గంటలు పనిచేస్తూ భారతదేశాన్ని ప్రపంచ దేశాలు మెచ్చుకునే విధంగా చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మతాల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయంగా పబ్బం గడుపుకుంటున్నారని ఎద్దేవా చేశారు. పరదేశీయుడు మన దేశానికి వచ్చి మన రామ మందిరాన్ని కూలగొట్టాలని ఆనాడు లక్ష డెబ్బై ఐదు వేల మంది రామమందిరం కొరకు తమ ప్రాణాలు పోగొట్టుకున్నారని, ఆ త్యాగధనుల ఫలితమే నేటి భవ్యమైన రామ మందిరం అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల నియోజకవర్గ బీజేపీ ఇంచార్జీ బోగ శ్రావణి, జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్య నారాయణ, రాష్ట్ర నాయకులు సురభి నవీన్, పట్టణాధ్యక్షుడు బింగి వెంకటేష్, మండలాధ్య క్షుడు పంచిరి విజయ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, నాయకులు తిరుమలవాసు, రుద్ర శ్రీనివాస్, కస్తూరి లక్ష్మీనారాయణ, పీసరి నర్సయ్య, సుదవేని మహేష్, చెట్లపల్లి సాగర్, మెట్‌పల్లి పట్టణ, మండలాధ్యక్షులు బొడ్ల రమేష్, కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు ఎలేటి నరేందర్‌రెడ్డి, మద్దెల లావణ్య, దొనికెల నవీన్, బోగ గంగాధర్, మంచాల శివకుమార్, రాజేందర్,



## రోడ్డు కాంట్రాక్టర్ నుండి రికవరికి అధికారుల ఆదేశం

ఓదెల, ప్రభాత వార్త:

రోడ్డు నిర్మాణ తీరులో అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కాంట్రాక్టర్ పై 579224 రూపాయల రికవరికి ఆదేశాలు వెలువడ్డాయి. ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో జెఎస్ఆర్ కన్స్ట్రక్షన్ కంపెనీ రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో జరిపిన రోడ్డు పనులలో క్రితంలో అదే చోట ఇసుక రవాణా ద్వారా ఏర్పడిన గియ్యిల మరమ్మత్తులు చేపట్టిన టిఎస్ఎండిసి వేసిన రోడ్డును కూడా జెఎస్ఆర్ కంపెనీ వేసినట్లు చూపించుకొని కాంట్రాక్టర్ బిల్లు పొందినట్లు ఫిర్యాదుదారుడు చిటికేసి సతీష్ ప్రజావాణి ఫిర్యాదులో పేర్కొనగా అధికారుల ఆదేశాల విచారణ తదుపరి రికవరికి ఆదేశించినట్లు తెలుస్తోంది.

## పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో నెగ్గిన అవిశ్వాస తీర్మానం

**- ఫిబ్రవరి 27న చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక**



ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండలంలోని పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ మద్దెల కమల పై కాంగ్రెస్ పార్టీ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ఫిబ్రవరి 7న ప్రవేశపెట్టగా జిల్లా కో ఆపరేటివ్ సొసైటి అధికారి శ్రీమాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 26 సోమవారం నిర్వహించిన అవిశ్వాస తీర్మాన బలనిరూపణలో చైర్మన్, వైస్ చైర్మన్లపై వ్యతిరేకంగా పది మంది డైరెక్టర్లు ఓటు వేసి వారిని పదవీచ్యుతులను చేశారు. తదుపరి నెగ్గిన డైరెక్టర్లలో అభిప్రాయ ఆమోదంతో చైర్మన్, వైస్ చైర్మన్ ల ఎన్నికను 27 మంగళవారం ఎన్నుకోనున్నట్లు అధికారి శ్రీమాల ప్రకటించారు. ఓటింగ్ లో పాల్గొన్న వారిలో మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఆళ్ళ సుమన్ రెడ్డి, కట్కూరి కవిత, బొంగాని శ్రీనివాస్, కాంతాల సమ్మిరెడ్డి, కొట్టె దేవేందర్, చింతం కుమారస్వామి, కోట విజయ, గుగులోతు వర్స, తాళ్ళపల్లి సదయ్య లు ఉన్నారు.

## మార్చి 5న సభా సంఘం పర్యటన

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా మూసివేసిన నిజాం చక్కెర కర్మాగారాలను తెరిపించే ఉద్దేశ్యంతో నియమించిన శాసనసభ సంఘం మార్చి 5న పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ ఈ నెల 5న ముత్యంపేట్‌లోని నిజాం చక్కెర కర్మాగారాన్ని సందర్శించను న్నారన్నారు. రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అధ్యక్షునిగా, సభ్యులుగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రభుత్వం నియమించినటువంటి సభా సంఘం కోరుట్ల నియోజకవర్గంలో షుగర్ ఫ్యాక్టరీని సందర్శించి, ఫ్యాక్టరీ పునరుద్దరణలో కదలిక వచ్చిందని, త్వరలోనే ఫ్యాక్టరీ పునః ప్రారంభిస్తారని తెలిపారు.

## ఈజీఎస్ రోడ్ల ఏర్పాటుకు కసరత్తు

పాలకుర్తి, ప్రభాత వార్త:

పాలకుర్తి మండలంలోని అన్ని గ్రామాలలో స్మశాన వాటికలు సెగ్రిగేషన్ షెడ్ లకు అనుబంధంగా సిసి రోడ్ల నిర్మాణానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రతి గ్రామంలో స్మశాన వాటికకు వెళ్ళే మార్గం అణువుగా ఉండేందుకై ఈజీఎస్ నిధులతో సిసి రోడ్లను అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు మూడు కోట్ల రూపాయల నిధులతో రోడ్లను ఏర్పాటు చేసేందుకు అధికారులు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. మార్చి 31తో ఈజీఎస్ నిధులు లాప్స్ కాకముందే రోడ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు అధికారులు, కాంట్రాక్టర్లతో ఔత్సాహితులతో చర్చలు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే గత నాలుగైదు రోజుల నుండి పంచాయతీరాజ్ అధికారులు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

## గాయాలైన వ్యక్తికి పరామర్శ

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని మైతాపూర్ గ్రామానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజరెడ్డి ఇటీవల ద్విచక్రవాహనం పైనుండి పడి గాయాలయ్యాయి. కాగా ఆయనను మైతాపూర్ గ్రామంలోని తన స్వగృహంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**జిల్లాలో 29 పరీక్ష కేంద్రాలు**
**మొత్తం విద్యార్థులు 14,542**
**ఒకేషనల్ విద్యార్థులు 2142**
**రేపటి నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం**



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ 2024,ఈ నెల 28 నుండి ప్రారంభం కాబోతున్నాయి.జిల్లాలో మొత్తం 29 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.వీటిలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒక మోడల్ స్కూల్ జూనియర్‌కళాశాలలో 13 ప్రైవేట్ జూనియర్ కళాశాలలో పరీక్షాకేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేయబడ్డాయి.విద్యార్థులు వివరాలు పరీక్షలకు హాజరయ్యే మొత్తం విద్యార్థులు 14542 జనరల్ విద్యార్థులు 12400 ఒకేషనల్ విద్యార్థులు 2142 హాజరు కాబోతున్నారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయబడ్డాయి.విద్యార్థులకు సరిపడా డ్యూయల్ డేస్కులు,తాగునీటి సౌకర్యంతో పాటు వైద్య,సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.ఒక నిమిషం లేటు అయినా అనుమతి లేదు నిబంధన అమల్లో ఉన్నది కావున విద్యార్థులు దూర ప్రాంతాల నుండి సకాలంలో పరీక్ష కేంద్రం చేరడానికి టిఎస్ ఆర్టీసి వారి సహకారంతో ఆయా రూట్లలో బస్సు సమయాలను రీ షెడ్యూల్ చేయబడ్డాయి.ఎలక్ట్రానిక్ వస్తువులు,మొబైల్ ఫోన్లు ప్రింటెడ్ మెటీరియల్ వెంట తీసుకురావద్దని ఈ సందర్భంగా పరీక్షల కన్వీనర్ బి.నారాయణ తెలియజేశారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోను కావద్దు అని అన్నారు.

# కల్యాణ మహోత్సవానికి రూ.1.50లక్షలు

ముస్తాబాద్, ప్రభాతవార్త.

కొండాపూర్ గ్రామంలో వచ్చే నెలలో నిర్వహించే శ్రీ రేణుక జమదగ్నిల కల్యాణ మహోత్సవానికి గ్రామానికి చెందిన బొత్త రవి (బొంబాయి) 1.50లక్షల రూపాయల నగదును కొండాపూర్ గౌడ సంఘానికి కానుకగా సమర్పించారు. ఇంతటి మహోన్నతమైన కార్యక్రమానికి సహకరించి బొత్త రవికి, వారి



కుటుంబ సభ్యులకు ఆ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు, చల్లని దీవెనలు ఉండాలని ఈ సందర్భంగా కొండాపూర్ గౌడ సంఘం నాయకులు వేడుకున్నారు. గ్రామంలో జరిగే ప్రతి కార్యక్రమానికి తను ముందుకు వచ్చి సహకరిస్తున్న బొత్త రవి, ఆయన కుటుంబ సభ్యులకు గౌడ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

జగిత్యాల రూరల్ మండల లక్ష్మిపూర్ గ్రామంలో సోమవారం జెడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 2007-08 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా అందరూ పదహారేళ్ల క్రితం కలిసి చదివిన విద్యార్థులంతా ఒకే చోట కలిసి తమ తీపి జ్ఞాపకాలు పంచుకున్నారు.

# మన్నెగూడెం ఫ్రెండ్ షిప్ క్రికెట్ టోర్నమెంట్

**విజేతగా కట్లకుంట,రన్నర్‌గా తొంబరావుపేట**

**నాలుగు మండల క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ**

**ముఖ్య అతిథిగా ఎస్ఎన్ రెడ్డి,గంట శంకర్‌లు**



**భీమారం,ప్రభాతవార్త :**

భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న ఫ్రెండ్ క్రికెట్ టోర్నమెంట్‌లో నాలుగు మండలాలకు చెందిన 38 టీంల క్రీడాకారులు పాల్గొన్నారు.నేడు ఫైనల్ మ్యాచ్ జరుగగా తొంబారావుపేట రన్నర్‌గా నిలువగా,విన్నర్‌గా కట్లకుంట గెలుపొందింది.టోర్నమెంట్ నిర్వాహకులు పబ్బ మహిధర్,కొత్తపల్లి రవి,సూర్య చక్కగా టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు క్రీడాకారులు తెలిపారు.గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిథులు ఎస్ఎన్ రెడ్డి,గంట శంకర్‌లు అవార్డులు అందజేశారు.ఎస్ఎన్‌రెడ్డి,గంట శంకర్‌లు మాట్లాడుతూ క్రీడలు మనసుకు ఆనందాన్ని ఇస్తామని క్రీడాకారులకు శారీరక దారుఢ్యాన్ని కలుగజేస్తాయని,మేదో శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు.ఇలాంటి టోర్నమెంట్‌లు ప్రతి సంవత్సరం నిర్వహించాలని నిర్వాహకులను కోరడం జరిగింది.

# రోడ్డుపై ఇసుక లారీల పార్కింగ్ నిలిపివేయాలని వినతి

**ముత్తారం, ప్రభాతవార్త.**



ఖమ్మంపల్లి మానేరులో ఇసుక రీచ్‌లకు వెళ్లే లారీలు రోడ్డుపై పార్కింగ్ చేయడం పట్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ ఆర్అండ్‌బి డిఇఇ కార్యాలయంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మంపల్లి మానేరు నుంచి ఇసుక రవాణా చేస్తున్న లారీలు మెయిన్ రోడ్డుపై ఇష్టారీతిలో రంగయ్యపల్లి నుంచి ధర్మారం వరకు 4 కిలోమీటర్ల మేరకు పార్కింగ్ చేయడం పట్ల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. సంబంధిత అధికారులు రోడ్డుపై లారీల పార్కింగ్‌ను తీసివేసి, ప్రజల ఇబ్బందులను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఆయన వెంట కన్నూరి భాపు తదితరులున్నారు.

# జనగామ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.48,86,509



**గోదావరిఖని, ప్రభాతవార్త.**

ప్రతి రెండేళ్ల కోసారి రామగుండం కార్పొరేషన్ పరిధి గోదావరిఖని శివారులోని స్థానిక గోదావరి నది సమీపాన జరిగే జనగామ శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం లెక్కింపును సోమవారం గోదావరిఖని శ్రీ సారలమ్మ ఆలయ కార్యాలయంలో చేపట్టారు. ముఖ్య అతిథిగా రామగుండం నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ ఈ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సుమారు 44 హుండీల ద్వారా జాతరకు ఆదాయం రాగా, ఉదయం నుంచి సాయంత్రం వరకు లెక్కింపు కొనసాగింది. కాగా, 44 హుండీల ద్వారా 29,44,489 రూపాయల నోట్లు, చిల్లర ఆదాయం వచ్చినట్లు, టెండర్ల ద్వారా 13,84,350 రూపాయలు వచ్చినట్లు, టిక్కెట్ల ద్వారా 5,57,670 రూపాయల ఆదాయం వచ్చినట్లు, వెండి 1 కిలో 800 గ్రాములు, బంగారం 12 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. మొత్తం ఆదాయం 48,86,509 రూపాయలుగా పేర్కొన్నారు. విదేశీ కరెన్సీ 23 డాలర్లు వచ్చినట్లు తెలిపారు.

# కౌన్సెలర్లు తెలిపిన సమస్యలపై అధికారులు సత్వరమే స్పందించాలి

**- మున్సిపల్ సాధారణ సమావేశంలో చైర్పర్సన్ మాధవి**



**వేములవాడ, ప్రభాతవార్త.**

కౌన్సెలర్లు పట్టణ సమస్యలపై అధికారులకు తెలుపగానే సత్వరమే స్పందించి పనులు చేయాలని మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఎజెండాకు సంబంధించి 45అంశాలను సభ్యులకు వివరించారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో ఎజెండాకు ఆమోదం లభించింది. మహాశివరాత్రి జాతర, పట్టణంలో మున్సిపల్ ద్వారా చేసే అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాధవి మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే సహకారంతో రాబోయే రోజుల్లో మున్సిపల్‌లోని అన్ని వార్డులను అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అన్వేష్ కుమార్, కౌన్సెలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయానికి పోటెత్తిన భక్తులు



**వేములవాడ, ప్రభాతవార్త.**

ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేముల వాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తులు పవిత్ర ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి, తలనీలాలు, నిలువెత్తు బంగారం, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని తరించారు. స్వామివారి దర్శనానికి మూడు గంటల సమయం పట్టింది. భక్తులకు ఎక్కడ ఇబ్బందుల తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

## జగిత్యాల వార్త

# మహిళా సంఘాలు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలి



**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :**

మహిళా సంఘాల సభ్యులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనాలని, గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు,పచ్చదనం,పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొని గ్రామాభివృద్ధికి పాటుపడాలని జగిత్యాల రూరల్,అర్బన్ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు రమాదేవి,విజయలక్ష్మి అన్నారు.జగిత్యాల మండల సెర్ప్ కార్యాలయంలో మండల సమాఖ్య,విఓఏల సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు మండలాల్లో మహిళా సంఘాలకు సంబందించి మంచి ఆధాయాభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని,బ్యాంక్ లింకేజిలో రెండు మండలాలు కూడా 100 శాతం ప్రగతి సాధించడం కూడా అభినందనీయం అని అలాగే చేస్తూ జిల్లాలో ముందంజలో ఉండాలి అని అన్నారు.సెర్ప్ కార్యక్రమాలపై కూడా చర్చించడం జరిగింది.నూతన ఎంపిడివోలకు శాలువాలతో సభ్యులు,సిబ్బంది సన్మానించడం జరిగింది.ఎపియం వి.గంగాదర్,సిసిలు పి.గంగారాం,బి.రవీంధర్,బి.శ్రీనివాస్,పి.గంగారాం,రూరల్,అర్బన్ మండలాల అధ్యక్షురాళ్లు సత్తవ్వ,గంగాభవాని,అన్ని గ్రామాల గ్రామ సమాఖ్య అధ్యక్షురాల్లు విఓఏలు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

ఈనెల 26 నుండి మార్చి 1వ తేది వరకు దేశవ్యాప్తంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మేక్ ఎ రైట్ స్టార్ట్ బికాం ఫైనాన్షియాల్టీ స్మార్ట్ అనే అంశంపై నిర్వహించనున్న ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాష,లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకట్‌రెడ్డితో కలిసి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్థిక అక్షరాస్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకొని ఆర్థిక క్రమ శిక్షణ పాటిస్తూ ఆర్థిక వృద్ధి సాదించాలని ఆకాంక్షించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చిన ఫోన్లకు ఎవరూ స్పందించవద్దని,తమ వ్యక్తిగత,బ్యాంక్ ఖాతాల వివరాలు,ఏటిఎం కార్డు,పిన్,ఓటిపి నంబర్లు ఎవరితో కూడా చెప్పవద్దని సూచించారు.ఆర్థిక అక్షరాస్యతపై విరివిగా అవగాహన సదస్సులు తప్పకుండా నిర్వహిస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ పొన్న వెంకట్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎఫ్ఎల్సీ కోట మధుసూదన్,ఎస్బిఐ,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చీప్ మేనేజర్లు గజేంధర్,అప్పారావుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వైభవంగా శ్రీలక్ష్మినృసింహస్వామి దంపతుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని బోయవాడలోని శ్రీలక్ష్మి నృసింహస్వామి దేవస్థానంలో శ్రీలక్ష్మినృసింహ స్వామి ఆలయ 29వ వార్షికోత్సవం పురస్కరించుకుని సోమవారం శ్రీలక్ష్మినృసింహస్వామి దంపతుల కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఆలయ కమిటి ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి. కాగా ఉదయం ఆలయంలో శ్రీలక్ష్మినృసింహస్వామికి ప్రత్యేక అభిషేకం, ఎదుర్కోలు జరపగా మహిళ భక్తులు అధిక సంఖ్యలో మంగళహారతులిచ్చి, భజనలు నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మినృసింహస్వామి దంపతుల కళ్యాణ మహోత్సవంను వేదపండితులు వేదమంత్రోచ్ఛరణాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన వితరణ చేశారు. కాగా భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి ఆశీస్సులు పొందారు. అలాగే సాయంత్రం వేళలలో స్వామి సతీసమేతంగా పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. ఈ ఆకార్యక్రమంలో ఆలయ కమిటి అధ్యక్షుడు పర్సి నర్సయ్య, సభ్యులు ఆర్మూర్ నరేందర్, తోపారం రాజేందర్, ప్రోహర్ హేమచందర్, పల్లికొండ రాజు, మహాజన్ శివకుమార్, మహాజన్ లవ్‌కుమార్, ఎల్‌ఐసి పురుషోత్తం, గంగుల పండిత్, నరేష్, నాగయ్య, నరేష్, నవీన్, రంజిత్, దుబ్బ రాజయ్య, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

## అర్హులకు సంక్షేమ పథకాలు అందేలా చర్యలు

-ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్





మెట్‌పల్లి - ప్రభాతవార్త :

నియోజకవర్గంలో అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు.మెట్‌పల్లి మండలంలోని మేడిపల్లి, సత్తక్కపల్లి, రామరావుపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చర్లకొండాపూర్, బండలింగాపూర్, విట్టంపేట, రంగారావుపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, పెద్దాపూర్, చౌలమద్ది, చింతలపేట్, వెంపేట్ గ్రామాలకు చెందిన 35 మంది కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు మొత్తం కలిపి రూ.35,04,060ల విలువ గల చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు పదిరం గంగాధర్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా స్థాయితో పాటు మెట్‌పల్లి మండల స్థాయిలో, కళాశాల స్థాయిలో ప్రథమ బహుమతి పొందిన నేపథ్యంలో మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన బండ్ల మణిచంద్‌ను సోమవారం కళాశాల ఆవరణలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిబ్బంది శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఉన్నత స్థానాలను అవరోధించడానికి సన్మానాలు ఎంతో ఉపయోగపడుతాయని, భవిష్యత్‌లో మంచి స్థాయిలో నిలవాలని మణిచంద్‌ను మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. భవిష్యత్‌లో మెట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు మంచి పేరు తీసుకరావాలని రాష్ట్ర, జాతీయ స్థాయిలో కళాశాలను నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బూర్ల చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆధికారి కె.వెంకయ్య, అధ్యాపకులు గట్టయ్య, బిల్ల రాజేందర్, మధుబాబు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాఘవపేటలో ఉచిత దంత వైద్య శిబిరం

మల్లాపూర్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి పట్టణంలోని నరేష్ మల్టీ స్పెషాలిటి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరంను మండలంలోని రాఘవపేట గ్రామంలో బిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్ సహకారంతో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాస్మోటిక్ డెంటల్ సర్జన్ కండ్లి నరేష్ సుమారు 200మందికి ఉచితంగా దంత వైద్య సేవలను అందించారు. ఈ మేరకు డా.నరేష్ మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణంలో హైదరాబాద్ తరహా వైద్య సేవలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సైమన్, విఘ్నేష్, హరీష్, తదితరులున్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణ మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ పన్నాల మాధవరెడ్డి హైదరాబాద్‌లో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి చెందుతుందని అందుకే కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు అందుతాయన్నారు. అనంతరం జువ్వాడి మాట్లాడుతూ కాంగ్రెస్‌లో చేరిన మాధవరెడ్డికి ఘన స్వాగతం పలుకుతూ కాంగ్రెస్ పార్టీలో అందరూ కలిసి మెలిసి ముందుకు సాగుతూ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు.

## ఇంచార్జి డిఇ పిఆర్ సబ్ మెట్‌పల్లి డివిజన్ ఆధికారిని సన్మానించిన బిజెపి నాయకులు



మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

మెట్‌పల్లి మండల పంచాయితీరాజ్ కార్యాలయంలో ఇంచార్జి డిఇ పిఆర్ సబ్ మెట్‌పల్లి డివిజన్ ఆధికారిగా అన్వర్ పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనను బిజెపి నాయకులు ఇల్లెందుల కృష్ణమాచారి సోమవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోగిటి ఎంబీర్ మానేరు, మాజీ ఎంపిటిసి గడ్డం రాజరెడ్డి, వెంకటరమణచారి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి వ్యతిరేకంగా కాంగ్రెస్ నాయకుల నిరసనలు



మల్లాపూర్ - ప్రభాతవార్త :

బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని సందర్శించనున్న నేపథ్యంలో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ముందు కాంగ్రెస్ నాయకులు కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా సోమవారం నిరసన తెలిపారు. అనంతరం రాష్ట్రంలో ఉన్న షుగర్ ఫ్యాక్టరీల పునరుద్ధరణకై సిఫార్సుల కమిటి వేసిన సిఎం రేవంత్‌రెడ్డి, చైర్మెన్‌గా ఉన్న మంత్రి శ్రీధర్‌బాబు, సభ్యులు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డిల చిత్రపటాలతో కూడిన ఫ్లెక్సీకి కాంగ్రెస్ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు వాకిటి సత్యంరెడ్డి, టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, ఉపాధ్యక్షుడు దామెర రాజశేకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమేష్, నాయకులు కూన రాకేష్, మల్లాపూర్ మండలాధ్యక్షుడు కొమ్ముల చిన్నారెడ్డి, ఫిషర్మెన్ అధ్యక్షుడు రొద్ద రాజు, నాయకులు నిమ్మల రాజు, భూమనందం, గంగాధర్, ఎండి జాఫర్, పల్లె శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి మోడీనే దేశ ప్రధాని : బిజెపి రాష్ట కార్యదర్శి గంగారెడ్డి

ధర్మపురి,ప్రభాతవార్త :

ఒకవైపు దేశ రక్షణ మరోవైపు దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రధాని నరేంద్రమోడీ మూడోసారి సైతం తానే ప్రధానమంత్రిగా ఉంటారని బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి.ధర్మపురి మండల కేంద్రంలో సోమవారం బిజెపి నాయకులతో కలిసి ప్రాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసేందుకు విజయ సంకల్ప యాత్రను ఈనెల 20న ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు.మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు ప్రపంచ దేశాలు సైతం అభినందిస్తున్నాయని అన్నారు.టిఆర్‌ఎస్ ప్రభుత్వం అవినీతికి పాల్పడడంతో పాటు రాష్ట్రాన్ని అప్పుల్లోకి దిగజార్చిందని,అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాలయాపన చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర



నాయకులు ప్రభారి వెంకటరమణ,రావుల రామనాథ్,బిజెపి జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణరావు,స్థానిక నాయకులు కస్తూరి సత్యం,బందారు లక్ష్మణ్,పిల్లి శ్రీనివాస్,బెజ్జారపు లవన్,గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**కాంగ్రెస్ పార్టీ పట్టన అధ్యక్షుడు**

**చొప్పదండి ప్రకాష్**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

ప్రజల సంక్షమమే కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ పట్టన అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల హామీలను ప్రభుత్వం ఏర్పడిన తరువాత రెండు గ్యారెంటీలను అమలు చేసిందని అన్నారు. మంగళవారం రెండు గ్యారెంటీలను ప్రియంక గాంధి చేతుల మీదుగా తెలంగాణ ప్రజలకు



అందించడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ఉచిత బస్సు సౌకార్యంతో మహిళలు ఉచిత ప్రయాణాలు చేయడం జరుగుతుందని అన్నారు. మేడరం జాతరకు ఉచిత మహిల బస్సు ప్రయాణం అందించడం జరిగిందని అన్నారు. 500లకే గ్యాస్ సరఫరా, 200 యూనిట్ల కరెంటు బిల్లు కూడా అమలు చేయడం జరుగుతుందని అన్నారు.గృహ లక్ష్మీ జ్యోతి హామీలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మాజీ జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యనారాయణ,గడ్డం నర్సయ్య, ఎస్సి సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాల్ రాజ్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత, శివ ప్రసాద్, యెల్ల లక్ష్మీనారాయణ, కోశాదికారి లక్ష్మీనారాయణ,కోడం అరుణ, నర్సయ్య, అమర్ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల వార్త

## రాజన్న సేవలో ఎస్‌బిఐ డిప్యూటీ జనరల్ మెనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్



వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మెనేజర్ వివేక్ చంద్ర జైస్వాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి మొక్కులు చెల్లించుకొని గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు వేదోక్త ఆశీర్వచనం అందించగా, ఆలయ పర్యవేక్షకులు తిరుపతి రావు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎస్‌బిఐ వేములవాడ మెనేజర్ సుబ్బారావు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి వివాహానికి బియ్యం అందజేసిన కౌన్సిలర్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త ః

పట్టణంలోని సుందరయ్య నగర్ చెందిన నిరుపెద కుటుంబం తిల్ పితియా చందన్ సింగ్ జగతి కూతురు గురుదీప్ కౌర్ వివాహానికి వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు 50 కిలల్ బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్ , అంబాదస్ కొక్కుల నర్సయ్య, కొదూరి మల్లేశం, లక్ష్మిరాజం, బింగి శ్రీదర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం

### - గాయపడ్డ వ్యక్తి పరిస్థితి విషమం

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన సర్దని అజయ్ కుమార్ అనే యువకుడు సోమవారం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. ముస్తాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసువత్రిలో కాంపౌండర్‌గా విధులు నిర్వహిస్తున్న అతను విధులు ముగించుకొని మధ్యాహ్నం రెండున్నర, మూడు గంట సమయంలో ముస్తాబాద్ నుంచి తిరిగి ఇంటికి బయలు దేరాడు. రామిరెడ్డిపల్లె బోడగుట్ట వద్ద ప్రమాదవశాత్తు బైక్ పక్కనున్న బండను ఢీకొని అతనికి తీవ్ర గాయాలు అయ్యి రోడ్డు పక్కన పడిపోయాడు. గమనించిన ప్రయాణికులు, చుట్టూ పక్కల వారు వెంటనే ముస్తాబాద్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చికిత్స నిమిత్తం సిద్దిపేట ఆసుపత్రికి తరలించారు.

## కులం పేరు సవరించాలని ప్రజావాణిలో వినతి



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

నేతకాని కులస్తుల కులం పేరు ప్రభుత్వ గేజిట్లో, మీ సెట్నానిగా స్పెల్లింగ్ మిస్టేక్ వస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేతకానిగా సవరించాలని నేతకాని మహర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పెద్దపల్లి కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా నేతకాని కులస్తులు వినతి పత్రం అందజేశారు. వినతి అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామెర ప్రకాష్, నాయకులు ప్యాగ శ్రీనివాస్, గొల్లె లక్ష్మణ్, మాదాసు సుధాకర్, రామటెంకి నరేష్ తదితరులున్నారు.

## విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఉండవు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

రానున్న రోజులలో నిరంతర విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకాలు ఉండవని టిఎస్ఎన్‌పిడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆపరేషన్స్ పెద్దపల్లి సర్కిల్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గతేడాది ఏప్రిల్ 2022 నుంచి జనవరి 2023 వరకు 1164 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా ఎలాంటి అవంతరాలు లేకుండా చేశామని, ఈ సంవత్సరం కూడా ఏప్రిల్ 2023 నుంచి జనవరి 2024 వరకు 1363 మిలియన్ యూనిట్ల విద్యుత్ సరఫరా చేశామని, రానున్న నెలలో విద్యుత్ డిమాండ్ మరింత పెరగవచ్చని, డిమాండ్‌కు సరిపడే విద్యుత్‌ను నిరంతరం ఇవ్వడానికి ప్రభుత్వం, మా సంస్థ అన్ని విధాల ముందస్తు చర్యలు తీసుకుందని తెలిపారు. 69 సబ్ స్టేషన్లు, 17వేల ట్రాన్స్ ఫార్మర్లకు తగిన మరమ్మత్తులు చేయడం జరిగిందని, ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయబడుతుందని, ఈ రోజు కొత్త 31.5ఎంవిఎ పవర్ ట్రాన్స్‌ఫార్మర్ 132కెవి రామగుండం సబ్ స్టేషన్‌లో ఏర్పాటు చేయడం జరిగిందని, గోదావరిఖని ప్రాంతానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయబడుతుందని తెలిపారు.

## ఎస్పీని కలిసిన చందుర్తి ఎస్ఐ

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్.శ్రీకాంత్ సోమవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్క అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక కృషి చేయాలని, అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ ఎస్ఐని కోరారు.

## కిటికీల మరమ్మత్తుకు సహాయం

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలంలోని కొండాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తరగతి గదులకు ఉన్న కిటికీలు మరమ్మత్తులు జరగక వాటి ద్వారా కోతులు క్లాస్ రూంలోకి వెళ్లి పుస్తకాలు ధ్వంసం చేసి, బియ్యం బ్యాగులను పాడు చేస్తున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండాపూర్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (కెపిఎ) దృష్టికి తీసుకు వచ్చారు. దీంతో స్పందించిన కెపిఎ సభ్యులు వారి నిర్ణయం మేరకు ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డికి కిటికీల మరమ్మత్తుల నిమిత్తం 10వేల రూపాయలను అసోసియేషన్ అధ్యక్షులు మారాడి గంగరాజు సహాయంగా అందించారు. కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ కనిమేని నిరంజన్ రెడ్డి, తాటిపల్లిట రాజు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



## గంగాధర మండలం మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మంత్రి లత



గంగాధర,ప్రభాతవార్త.

గంగాధర మండలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా మంత్రి లతను నియమించినట్లు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం చేతుల మీదుగా నియామకం పత్రం సోమవారం అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు,జిల్లా మహిళా అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నకు మండల అధ్యక్షులు పురుమల్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.తన బాధ్యతను నెరవేర్చుకుంటూ పార్టీకి అన్ని విధాలుగా కట్టుబడి ఉంటానని అన్నారు. తన నియామకానికి కృషి చేసిన అందరికి దన్యవాదాలు తెలిపారు.

## కల్వచర్లలో కుక్కల బెడద నివారణ చర్యలు

రామగిరి-ప్రభాతవార్త



మండలంలోని కల్వచర్ల గ్రామపంచాయతీ పరిధి కృష్ణానగర్,వివిధ ప్రాంతాల్లో సంచారిస్తున్న కుక్కల బెడద నివారణకై సోమవారం అధికారులు చర్యలు చేపట్టారు.గ్రామంలో ఒకే రోజు నలుగురు చిన్నారులు కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే.ఈ మేరకు కరీంనగర్ కు చెందిన డాగ్ క్యాచర్స్ రోడ్లపై తిరుగుతున్న కుక్కలను కేజ్ వాహనంలో బందించి వ్యాక్సినేషన్ చేయించి ఇతర ప్రాంతాలకు తరలింపు చేపట్టారు.అధికారుల ప్రత్యేక చొరవతో కుక్కల బెడద కొంత మేరకు పాదాచారులకు ఉపశమనం కలిగించింది.

# ఆసంపల్లికి అండగా నిలుస్తున్న అదిష్టానం పెద్దలు

- పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ టికెట్‌పై ధీమాతో శ్రీనివాస్

- మద్దతుగా నిలుస్తున్న మాదిగ సామాజిక వర్గం





**మంథని - ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో పెద్దపల్లి (ఎస్సీ) రిజర్వు స్థానం నుండి అధికార కాంగ్రెస్ పార్టీనుండి బరిలో దిగటానికి టికెట్ కోసం ప్రయత్నిస్తున్న వారిలో ప్రముఖ వ్యాపారి, సామాజికవేత్త, సింగరేణి కార్మికుని కుమారుడైన ఆసంపల్లి శ్రీనివాస్ ముందు వరుసలో ఉన్నాడు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్‌కు కాం గ్రెస్ అధిష్టానం పెద్దలు ఏఐసిసి కార్యదర్శి రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు సంపూర్ణమద్దతు ఉండటంతో పాటు పలువురు రాజ్యసభ సభ్యులు సైతం శ్రీనివాస్ పేరును అధిష్టానం వద్ద ప్రతిపాదిస్తున్నట్లు తెలిసింది. పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో మాదిగల సామాజిక వర్గం ఓటర్ల అధిక మొత్తంలోఉండటంతో అది శ్రీనివాస్‌కు అనుకూలంగా ఉండే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా ప్రసుత్తం పెద్దపల్లి పార్లమెంటు నుండి కాంగ్రెస్ పార్టీ పక్షాన టికెట్ ఆశించే చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డ ం వివేక్ కుమారుడు గడ్డం వంశీకృష్ణ మాల సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావటంతో పాటు గడ్డం వంశీకృష్ణ తండ్రి వివేక్, పెద్దనాన్న వినోద్ ఇద్దరు ఇప్పటికే కాంగ్రెస్ పార్ట్ టికెట్‌పైన ఎమ్మెల్యేలుగా గెలిచారు. ఒకే కుటంబానికి మూడో టికెట్ ఇవ్వటంలో వ్యతిరేకత ప్రజల్లో ప్రజల్లో వస్తుందని అదిష్టానం ఆలోచనలో పడినట్లు తెలుస్తుంది. అదేవిధంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆసంపల్లి శ్రీనివాస్ స్థానికుడు కావటంతో పాటు సింగరేణి కార్మికుని కుమారుడు కావటంతో అతనికి సింగరేణి కార్మికులతో పాటు సింగరేణి ప్రాంతంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. దీనితో పాటు ఏఐసిసి కార్యదర్శి మంత్రి శ్రీధర్‌బాబు అండదండలు పుష్కలంగా ఉండటంతో పాటు పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని పలువురు ఎమ్మెల్యేలు కూడ ఆసంపల్లి శ్రీనివాస్‌కు మద్దతు పలుకుతున్నారు. ఈ నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అదిష్టానం పరిశీలనలో మాల సామాజిక వర్గం నుండి గడ్డం వంశీకృష్ణ, మాదిగ సామాజిర వర్గం నుండి ఆసంపలి ్ల శ్రీనివాస్ పేర్లను ప్రధానంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది. దీనిపైన త్వరలో అధిష్టానం నిర్ణయం వెలువడే అవకాశాలు ఉన్నాయి. ఇంతవరకు కాంగ్రెస్ పార్టీ మాదిగ సామాజిక వర్గానికి పెద్దపల్లి ఎంపి టికెట్ కేటాయించలేదని ప్రసుత్తం మాదిగ సామాజిక వర్గానికి టికెట్ కేటాయించే అవకాశాలు ఎక్కువగా ఉనా ్నయని తెలుస్తుంది.

# పిఎఫ్‌పై 7.6శాతం వడ్డీ రేటు ఇవ్వాలని సిఫారస్సులు



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ (పిఎఫ్)పై 2023-24 ఆర్థిక సంవత్సరంలో 7.6శాతం వడ్డీ రేటు ఇవ్వాలని ప్రత్యేక కరస్పాండెంట్ సిఎంపిఎఫ్ భవిష్య నిధి బోర్డు ఆర్థిక మంత్రిత్వ శాఖకు సిఫారస్సు చేసిందని బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య ఒక ప్రకటనలో తెలిపారు. బొగ్గు శాఖ కార్యదర్శి అధ్యక్షతన ఢిల్లీలో జరిగిన సిఎంపిఎఫ్ (కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్) ట్రస్టీ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. 7.5శాతం వడ్డీ రేటు ప్రతిపాద సిఎంపిఎఫ్ బోర్డుకు వచ్చిందని, బోర్డులో విస్తృత పరిశీలన తర్వాత 7.6శాతం సిఫార్సు చేశారని తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో కూడా వడ్డీ రేటు 7.6శాతం మాత్రమే సిఎంపిఎఫ్ ఆర్గనైజేషన్‌లో పెన్షన్ ఫండ్‌ను అధ్యయం చేసిన తరువాత, యాకుర్చీ నివేదిక రూ.45వేల కోట్ల నష్టం కలిగిందని పేర్కొందని, పెన్షన్ ఫండ్‌ను ఎలా మెరుగు పరుచుకోవాలో నిర్ణయించడానికి అదనపు బొగ్గు శాఖ కార్యదర్శి రూపేందర్ బ్రార్ అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేశారని తెలిపారు. జూన్‌లో జరిగే తదుపరి బోర్డు సమావేశంలో కమిటీ నివేదిక సమర్పించనుందని, కాగా, పెన్షన్ ఫండ్‌లో కోల్ ఇండియాకు టన్ను బొగ్గుకు రూ.20ఇవ్వడంపై కూడా చర్చ జరిగిందని, సిఎంపిఎఫ్ చట్టం, పథకం తిరిగి రూపొందించబడుతుందని తెలిపారు. ఇందుకోసం ఒక కమిటీ కూడా ఏర్పాటు చేశారని ఫించన్ పెంచాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయని తెలిపారు. బోర్డు సమావేశంలో కోల్ సెక్రటరీ, కోల్ ఇండియా చైర్మన్, సిఎంపిఎఫ్ కమిషనర్, అనుబంధ కంపెనీల సిఅండ్ఎండి, డిపిలతోపాటు బిఎంఎస్ జాతీయ నాయకులు, బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, సిఎంపిఎఫ్ ట్రస్టీ బోర్డు సభ్యులు కొత్తకాపు లక్ష్మారెడ్డి, ఆశిష్ మూర్తి పాల్గొన్నారని పేర్కొన్నారు.

## ఆయకట్టు చివరిభూములకు నీరు అందించాలి

- ఎమ్మెల్యే కౌశిక్ డిమాండ్

- పంటలు ఎండిపోతున్నాయి.. రైతులు ఆందోళన చెందుతున్నారు



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలకు అతీతంగా ప్రజాసమస్యలు పరిష్కారించాలే తప్ప రాజకీయ దురుద్దేశంతో రైతుల పంట పొలాల మీద ప్రతికార చర్యలకు పాల్పడుతున్నారని, హుజురాబాద్ నియోజకవర్గం కమలాపూర్ మండలం చేతికొచ్చిన వరి పొలాలు నీరు లేక ఎండిపోతున్నాయని, తక్షణమే కెసి కెనాల్ ద్వారా సాగునీరు అందించాలని బిఆర్ఎస్ హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. సోమవారం కౌశిక్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలోనే హుజురాబాద్ నియోజకవర్గంలో వేసంగి వరిపొలాలకు పంటలు ఎండిపోకుండా చివరి పంట భూమి వరకు నీరు అందించాలని, అసెంబ్లీ సాక్షిగా స్పీకర్ సమక్షంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగిందని, ఇప్పటి వరకు ప్రభుత్వం స్పందించకపోవడం బాధకరమని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. బిఆర్ఎస్ పార్టీపై కోపంతో రైతాంగాన్ని ఇబ్బంది పెట్టవద్దని, ఎకరం పంట పొలాలు ఎండిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత వహించాలని కౌశిక్‌రెడ్డి డిమాండ్ చేసారు. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సిఎం కేసిఆర్ ఉన్నప్పుడు రైతాంగానికి రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ కూడా గుంట పంట పొలం ఎండిపోకుండా కాపాడిన చరిత్ర మాజీ సిఎం కేసిఆర్‌దని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. తక్షణమే హుజురాబాద్ నియోజకవర్గంతో పాటు కరీంనగర్ జిల్లా పరిధిలో ఎక్కడ కూడా పంట పొలాలు ఎండిపోకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలా తిరుగుతారో.. రైతులే చూస్తారని కౌశిక్‌రెడ్డి హెచ్చరించారు. రైతుల ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజంగా రైతుల శ్రేయోభిలాషులైతే ఎండిపోతున్న పొలాలకు నీరు అందించాలని డిమాండ్ చేశారు.

## భగవతి అర్విన్‌ట్రీలలో కుంగ్ఫూ కరాటే విజేతలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్‌లో బ్రూస్ మారిటాల్ ఆర్ట్స్ అకాడమీ వారు నిర్వహించిన కుంగ్ఫూ కరాటే చాంఫియన్ షిప్-2024లో భాగంగా స్టేట్ లెవెల్ ఓపెన్ ఊ ఆల్ స్టైల్స్ పోటీలలో, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా, భగవతీ ఆర్విన్‌ట్రీ పాఠశాలలకు చెందిన విద్యార్థులు 22 మంది పాల్గొని తమ ప్రతిభా ప్రదర్శనతో మొదటి, రెండవ, మూడవ స్థానాలలో విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా అసిస్టెంటన కమీషనర్ ఆఫ్ పోలీస్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. మొదటి బహుమతిగా గోల్డ్‌మెడల్, రెండవ బహుమతిగా సిల్వర్ మెడల్, మూడవ బహుమతిగా కాంస్య పతకాలను, సర్టిఫికెట్స్‌ను బహుకరించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. వీరికి ప్రత్యేకంగా గ్రాండ్ ఛాంపియన్ షిప్ ట్రోఫీని కూడా అందజేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ ఆత్మరక్షణ విద్యల్లో భాగ్యమైన కుంగ్ఫూ కరాటే ఎంతో అవసరమని, అందులో భగవతి ఆర్విన్ ట్రీ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలవడం నిజంగా అభినందనీయమని తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులకు, కుంగ్ఫూ కోచ్ పీఈటీ మహేశ్‌కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




## విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మంత్రి, ఎమ్మెల్యే



**గోదావరిఖని, ప్రభాతవార్త:** హైదరాబాద్ చిర్యాలలో శ్రీశ్రీశ్రీ చిర్యాల లక్ష్మినరసింహ స్వామి దేవస్థానంలో శివుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సోమవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పాల్గొన్నారు. అనంతరం మంత్రి దుద్దిళ ్ల శ్రీధర్‌బాబును, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌లను దేవస్థానం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.. ఓడితల ప్రణవ్

నేడు రెండు పథకాలు ప్రారంభం



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలకు కట్టుబడి రెండు నెలలైన గడవకముందే ఇచ్చిన మాటకు కట్టుబడి నేడు మంగళవారం చేవేళ్లలో 200 యూనిట్ల లోబడి ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలండర్ పథకాలను ఈ రోజు చేవేళ్లలో ప్రారంభిస్తున్నందుకు గర్వంగా ఉందని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఓడితల ప్రణవ్ పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు గ్యారెంటీలలో ప్రతి హామీని నెరవేరుస్తున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోపే నాలుగు గ్యారంటీలను అమలు పరుస్తున్న చిత్తశుద్ధి కల్గిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రణవ్ కొనియాడారు. రేపటి నుండి మరో రెండు పథకాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్నదని, సామాన్య ప్రజలకు ఉపయోగపడే ఈ పథకాలను తెలంగాణ ప్రజలు.. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం పర్చుకోవాలని ఓడితల ప్రణవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజులోపే రెండు పథకాలను అమలు చేసామని, ఆరోగ్యశ్రీ పథకం 10 లక్షల వరకు, ఉచిత బస్సు సౌకర్యం అమలు చేయడం జరిగిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మాధిరిగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి విస్మరించే ప్రభుత్వం కాదని, ప్రజాస్వామ్య విలువలకు ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి నడుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అని ప్రణవ్ ప్రభుత్వాన్ని కొనియాడారు. రేపు చేవేళ్ల బహిరంగ సభలో రెండు ఉచిత గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ అధినేత్రి ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంబిస్తున్నామని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వానికి శుభపరిణామామని అన్నారు. గత ప్రభుత ్వంలో గ్యాస్ బండ.. గుది బండగా తయారైందని, సామాన్య ప్రజలకు సమస్యగా ఉన్న సిలండర్ ధరను కాంగ్రెస్ ప్రభుత్వం 500 రూపాయలకే ఇస్తున్నామని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని ప్రణవ్‌బాబు తెలిపారు. గత ప్రభుత్వం రైతులను దగా చేసిందని, రుణమాఫీ చేస్తానని చేయలేదని, ఆ మోసపూరిత మాటల వల్ల రైతులు అష్టకష్టాలు పడ్డారని ప్రణవ్ గుర్తు చేసారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద అందజేసే రైతుభరోసా పథకాన్ని త్వరలో అందజేస్తామని తెలిపారు. ఈ ప్రభుత్వం పూర్తిగా కార్మిక, కర్షక బడుగు వర్గాల ప్రభుత్వామని, ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని నియోజకవర్గ ప్రజలకు ఓడితల ప్రణవ్ హామీ ఇచ్చారు.

## జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన కోరుట్ల ఎమ్మెల్యే

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :** పట్టణ శివారు వెంకట్రావుపేట్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే పాఠశాలను సోమవారం స్థానిక ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలు ఎలా ఉన్నాయని విద్యార్థులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకరావాలని కోరారు. ఆయన వెంట ఎంపిపి మారు సాయిరెడ్డి, తదితరులున్నారు.



# సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి - ప్రజావాణి కార్యక్రమానికి 224 అర్జీలు**





**కరీంనగర్ ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి అర్జీలను కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అర్జీలను అందజేశారు. సమస్యలను ఓపిగ్గా విని వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, పెండింగ్‌లో పెట్టవద్దని సూచించారు. విధులు సక్రమంగా నిర్వహిస్తూ పేదలకు బాసటగా నిలవాలని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 225 దరఖాస్తులు వచ్చాయి. కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 32, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 12, డీపీఓ కార్యాలయానికి 11, జిల్లా వైద్యాధికారి కార్యాలయానికి 10, కొత్తపల్లి తహసిల్దార్ కార్యాలయానికి 18, తిమ్మాపూర్ 9, సైదాపూర్ తహసిల్దార్ కార్యాలయానికి సంబంధించి 8 అర్జీలు వచ్చాయి. అర్జీలను తక్షణమే పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పవన్‌కుమార్, మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసు, మెప్మా పీడీ రవీందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు. రూ.5 లక్షల చెక్కు అందజేత... ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించేందుకు గాను గ్రానైట్ కటింగ్ అసోసియేషన్ జిల్లా ప్రతినిధులు కలెక్టర్ పమేలా సత్పతికి రూ.5లక్షల చెక్కును అందజేశారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న నేపథ్యంలో తమ వంతు సహాయంగా కలెక్టర్ నిధికి అందజేశామని ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో మైనింగ్ ఏడి రామాచారి, గ్రానైట్ కటింగ్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పి.శంకర్, వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.కిరణ్, కోశాధికారి, జిల్లా అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.కలెక్టర్‌ని కలిసిన డిటి... కలెక్టర్ పమేలా సత్పతిని తన ఛాంబర్‌లో కొత్త డిటిసిపి పురుషోత్తం, డిటిఓ శ్రీకాంత్, చక్రవర్తి మర్యాదపూర్వకంగా కలిశారు. తమ శాఖకు సంబంధించిన పలు అంశాలను కలెక్టర్‌కు వివరించారు.

# కరీంనగర్ వార్త

## పల్స్ పోలియోను విజయవంతం చేయండి

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** జిల్లాలోని పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్లకు సోమవారం జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. వీరికి డబ్ల్యూహెచ్ఓ కన్సల్టెన్సీ డాక్టర్ అతుల్ నిగమే శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశానికి హాజరైన జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత మాట్లాడారు. జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోని సబ్ సెంటర్‌లో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఈ పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలో మార్చి 3 తేదీ నుంచి 5 తేదీ వరకు జరుగుతుందన్నారు. జిల్లాలో 0-5 సంవత్సరాల చిన్నారుల జాబితాను సిద్ధం చేసుకొని, పిల్లందరికీ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. సబ్ సెంటర్‌ల పరిధిలో ఉన్న హైరిస్క్ ఏరియాలను గుర్తించి, అక్కడ కూడా 100శాతం వ్యాక్సినేషన్ అయ్యేలా చూడాలని జిల్లా వైద్యాధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సజీదా అతహరి, డిఐఓ డాక్టర్ సనా జువేరియా, పిఓఎంసిహెచ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎంఎల్ హెచ్‌పీ డాక్టర్లు పాల్గొన్నారు.

# శ్రీరాముడి పాలన ఆదర్శంగా తీసుకోవాలి

**- రెచ్చిపోయి ప్రసంగాలు కాదు - గత చరిత్ర తెలుసుకోవాలి**
**- నాలుగు దశాబ్దాలుగా ఆలయాలు నిర్మిస్తున్నా**
**- దైవ భక్తి మాటల్లో కాదు,చేతల్లో చూపించాలి**
**- రాముడి పేరు చెప్పుకొని ఓట్లు అడగడం కాదు**
**- రాముడి ఆలోచన విధానం జీవితంలో పాటించాలి**
**- బిజెపి నాయకులు కాంగ్రెస్ చరిత్ర తెల్సుకొని మాట్లాడాలి**
**- నా మతాన్ని నేను ప్రేమిస్తా,ఇతర మతాలను గౌరవిస్తా**
**- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** బిజెపి నాయకులు శ్రీరాముడి పాలన ఆదర్శంగా తీసుకొని మాట్లాడాలని చచ్చిపోయి రెచ్చగొట్టే విధంగా కాకుండా,కాంగ్రెస్ పార్టీ చరిత్ర తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో సోమవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ బిజెపి విజయ సంకల్ప యాత్రలో భాగంగా జగిత్యాలలో వారి ప్రసంగం రెచ్చగొట్టే విధంగా,రెచ్చిపోయి ప్రసంగించడం సరికదన్నారు.అభివృద్ధి అనుకుంటున్నారు.సమాజంలోని నిరుపేద వర్గాల సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు చేపట్టి విజయ సంకల్ప యాత్ర మిత్రులు ప్రజలకు వివరించాలన్నారు.దేశ భక్తులు,దేశ ద్రోహుల మధ్య జరుగుతుంది అంటు రెచ్చగొట్టే ప్రసంగం చేయడం కాదు అని అన్నారు. కాంగ్రెస్ చరిత్ర తెలుసుకోవాలి.. పాకిస్తాన్‌తో కాంగ్రెస్ యుద్ధం చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడుతున్న బిజెపి నాయకులు ఎక్కడ ఉన్నారు.పాకిస్తాన్‌పై విజయ పథాకం ఎగరువేసిన ఘనత కాంగ్రెస్‌ది.చరిత్ర పుటాలు తిరిగి వేస్తే వాస్తవాలు తెలుస్తాయి.దేశ సమగ్రత,ఐక్యత కోసం ప్రాణాలు అర్పించిన త్యాగమూర్తి ఇందిరాగాంధీ.అటల్ బిహారీ వాజపేయి ఇందిరాగాంధీని అపర కాళీమాత అని కొనియాడారని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి గుర్తు చేశారు.రాముడి పేరు చెప్పడం కాదు రాముడి ఆలోచనకు అనుగుణంగా పాలన కొనసాగాలి.ప్రజా అభిప్రాయం గౌరవించడంలో రాముడు ఆదర్శప్రాయుడు.పితృ వాక్య పరిపాలకుడు.

**రాముడితో మోదీకి పోలికనా..?**

విదేశాల్లో మూలుగుతున్న నల్ల ధనం తీసుకువచ్చి 15 లక్షలు నిరుపేదల ఖాతాలో వేస్తామన్నారు.వేశారా చెప్పాలన్నారు.మీ అధికార తాపత్రయం కోసం దేశాన్ని పెట్టుబడి దారులకు కట్టబెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.చక్కెర ఫ్యాక్టరీ ప్రారంభించింది కాంగ్రెస్ అని మరిచిపోవద్దని అన్నారు.చరణ్‌సింగ్ రైతులను రుణ విముక్తులను చేయడానికి లక్ష మాఫీ చేశారని గుర్తు చేశారు.టీ బిజెపికి మాత్రం రైతుల సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధి లేదన్నారు.వ్యవసాయ కూలీలకు ఉపాధి కల్పించేందుకు కాంగ్రెస్‌పార్టీ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టింది.బిజెపి పదేళ్లలో బలహీన వర్గాలకు సంక్షేమం కోసం చేపట్టిన పథకాలు ఏమిటో చెప్పాలి.జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్ కల్పించాలనే ఆలోచన ఎందుకు లేదు.బలహీన వర్గాల ప్రతినిధిని అని చెప్పుకుంటున్న మోదీ రిజర్వేషన్ పెంచేందుకు కనీస ప్రయత్నం ఎందుకు చేయలేదు.రాజ్యాంగాన్ని సవరించి రిజర్వేషన్ ఎందుకు పెంచడం లేదు.కాంగ్రెస్ పార్టీ కుల గణనతో పాటు రిజర్వేషన్ పెంపు కోసం కృషి చేస్తామన్నారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనకు అనుగుణంగా బలహీన వర్గాలకు రిజర్వేషన్ పెంచాల్సిన అవసరం లేదా అని నిలదీశారు.మాటల్లో బలహీన వర్గాల సంక్షేమం కాదు చేతల్లో కావాలి.చట్టంలోని లొసుగులు ఆసరా చేసుకొని బలహీన వర్గాలకు చెందిన సీట్లో ఇతర వర్గాల కొనసాగితే కిషన్‌రెడ్డి ఎందుకు నోరు మెదపలేదన్నారు.రాజ్యాంగ బద్దంగా దళితులు,మహిళలు,బలహీన వర్గాల హక్కులు కాపాడేందుకు చట్టంలో మార్పులు చేసి,హక్కులు కాపాడినామన్నారు.ఉచిత బస్సు ప్రయాణం,ప్రభుత్వ కార్యక్రమం చేపడితే మహిళలు అమ్ముడు బోయారు అంటారా ఇదేనా మహిళల పట్ల మీకున్న గౌరవం అన్నారు.ఇప్పటి వరకు 80 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యం ఉపయోగించుకున్నారు.మహిళలను అవమానించేలా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు.మెడీ రూ.400 ఉన్న సిలిండర్‌ను 1200 చేశారు.ఇందుకేనా మీ విజయసంకల్ప యాత్ర అని అన్నారు.ఆడ బిడ్డలకు సిలిండర్ రూ.500 లకే అందించబోతున్నామని అన్నారు.వచ్చే నెల నుండి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తున్నామని అన్నారు.బిజెపిలో అటల్ బిహారీ వాజపేయి ఎల్‌కె అద్వానీ,మురళి మనోహార్ జోషి వంటి వారు ఉన్నారు.ఓట్ల కోసం రాముడి పేరు చెప్తే దేవుడు సహించడు. ప్రజాస్వామ్యయుతంగా కుల,మతాలకు అతీతంగా పనిచేయాలి.బిజెపి అవాకులు చవాకులు పేలితే రావణాసురుడికి పట్టిన గతే పడుతుందన్నారు.

**అరవింద్ కాంగ్రెస్‌పార్టీ చరిత్ర తెలుసుకో...** దేశ సమగ్రత ఐక్యత కోసం ప్రాణ త్యాగం చేసిన ఘనత ఇందిరాగాంధీది.దేశంలో శాంతి నెలకొల్పాలని రాజీవ్ గాంధీ ఎల్‌టిటిఈ ఉగ్రవాదులకు బలి అయ్యారు.రెచ్చగొట్టే ప్రసంగాలతో ప్రజలను మభ్యపెట్టడం కాదు,బిజెపి ఎన్నికల్లో చేసిన వాగ్దానాలు ఎన్ని అమలు చేశారు.నిరుద్యోగ యువత ఉపాధి కల్పన కోసం మీరు చేశారో చెప్పాలన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలు బలోపేతం కోసం కాంగ్రెస్ కృషిచేస్తే,మోడీ పాలనలో ప్రభుత్వ రంగంలోని సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్నారు ఇదేనా దేశ అభివృద్ధి అని నిలదీశారు.రెచ్చిపోయే ప్రసంగాలు చేసే బిజెపి నాయకులు గత చరిత్ర ప్రజలు గమనిస్తారు.కాంగ్రెస్ పార్టీ దేశ సమగ్రతకు కట్టుబడి ఉన్నదన్నారు.నాలుగు దశాబ్దాలుగా అనేక ఆలయాలు నిర్మాణాలు చేపడుతున్నామని అన్నారు.హిందూ మతం పట్ల నాకుంత విశ్వాసం ఎవరిక లేదు.దైవ భక్తి మాటల్లో కాదు నేను ఆచరణలో చేసి చూపిస్తున్నామన్నారు.రెండేళ్ల నుండి ఎమ్మెల్సీ కవిత కేసు సీరియల్ నడిచినట్లు నడుస్తుంది.ఈడీ అధికారులు కవితకు నోటీస్‌కు ఇస్తే విచారణకు హాజరు కావడం లేదు.ఇది బిజెపి బిఆర్ఎస్ మధ్య అంతర్గత ఒప్పందానికి నిదర్శనం అన్నారు.ఇకనైనా బిజెపి నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి హితవు పలికారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కొత్త మోహన్,బండ శంకర్,గాజుల రాజేందర్,రాధాకిషన్,రమేష్,మామిడిపల్లి మైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక శారీరక వికాసానికి
# క్రీడలు దోహదపడుతాయి

**- క్లబ్‌లో జిమ్ ఏర్పాటుకు రూ.5లక్షల మంజూరు**
**- ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ వసంత**



**రాయికల్, ప్రభాతవార్త :** మానసిక, శారీరక వికాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్, మాజీ మంత్రి జీవన్‌రెడ్డి అన్నారు. రాయికల్ మండల క్లబ్ కళ్యాణ మండపం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, జడ్పీచైర్మెన్ దావ వసంతసురేష్‌లు పాల్గొని ప్రసంగించారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ క్రీడలను ప్రోత్సహించడం శుభపరిణామమని, క్రీడలు ముఖ్యంగా సే స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, రాజకీయాలకతీతంగా మెరిట్ ప్రకారంగా ప్రత్యేక గుర్తింపుని ఇచ్చేవి కేవలం క్రీడలు మాత్రమేనన్నారు. గ్రామీణ క్రీడలు ప్రోత్సహించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు. క్లబ్‌లో శారీరక దారుఢ్యాన్ని పెంచే విధంగా అందరికీ ఉపయోగపడే విధంగా జిమ్ ఏర్పాటుకు రూ. 5లక్షలు మంజూరీ చేస్తున్నట్లు ప్రకటించారు. జడ్పీచైర్మెన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ యువతను చెడు దారిపట్టకుండా సన్మార్గంలో నడిపేవి కేవలం క్రీడలు మాత్రమేనన్నారు. ఓ పక్క ఆధ్యాత్మికతను మరోపక్క క్రీడా స్ఫూర్తిని పెంచే విధంగా మండల క్లబ్ సభ్యులు క్రీడలను ఏర్పాటు చేయడం శుభపరిణామన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలోనే ఉందని, మాజీ సీయం కేసీఆర్ వల్ల గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి క్రీడాకారులను వెలికితీయడం జరిగిందన్నారు. అనంతరం కబడ్డీలో రాయికల్ జేజేసీ ప్రథమ స్థానం, రాయికల్ వారియర్స్ ద్వితీయ స్థానం, వాలీబాల్ పోటీల్లో ధర్మాజీపేట ప్రథమ స్థానం, వస్తాపూర్ ద్వితీయయ స్థానం సాధించగా, ప్రథమ బహుమతి రూ. 10వేల 16, ద్వితీయ బహుమతి రూ. 5వేల 16నగదును క్రీడాకారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మోర హన్మండ్లు, జడ్పీటీసీ అశ్వినిజాదవ్, తహశీల్దార్ ఖయ్యూం, ఎస్సై అజయ్‌గౌడ్, కౌన్సిలర్లు శ్రీధర్‌రెడ్డి, మహేష్‌గౌడ్, క్లబ్ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, క్లబ్ ప్రతినిధులు గట్టు రమేష్, నర్సయ్య, లక్ష్మీనారాయణ, వాసరి రవి, గంప ఆనందం, మల్లారెడ్డి, ప్రసాద్, తిరుపతిరెడ్డి, ప్రభాకర్, రాజు, శ్రీనివాస్, గంగారాజం, పీఈటీలు శ్రీనివాస్, రాజేందర్, సంఘ మిత్ర యూత్, భీమేశ్వర యూత్, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అమృత్ భారత్ స్టేషన్ పథకంలో
# భాగంగా ఎయిర్ పోర్ట్‌లకు దీటుగా 554 రైల్వే స్టేషన్ల పునారాభివృద్ధి

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

భారతదేశ రైల్వే ముఖ చిత్రాన్ని కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం మార్చిందని, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఎయిర్ పోర్ట్‌లకు దీటుగా 554 రైల్వే స్టేషన్ల పునారాభివృద్ధి జరుగుతుందని, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జీలు, అండర్ పాస్‌ల నిర్మాణాల కోసం దాదాపు 41వేల కోట్లు నిధులు కేటాయించారని, జమ్మికుంట మండలంలోని తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ పనులు నాలుగున్నర కోట్లతో నిర్మాణం జరగనుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపడుతున్న రైల్వే స్టేషన్లు, రోడ్డు ఓవర్ బ్రిడ్జీలు, అండర్ పాస్ నిర్మాణ అభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రధాన మోడీ వర్చువల్ గా జమ్మికుంట మండలంలోని తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ బిజెపి మోడీ ప్రభుత్వం రైల్వేను ఎంతో ఆధుకరిస్తుందన్నారు. ప్రయాణికుల కోసం బుల్లెట్ రైలు, వందే భారత్ రైళ్ళు తీసుకువచ్చిన ఘనత బిజెపి మోడీ ప్రభుత్వం దేనన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రైల్వే స్టేషన్ ను నేడు ఆధునికరించడానికి మోడీ ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టిందన్నారు. భారత్ అమృత్ రైల్వే స్టేషన్ పథకంలో భాగంగా దేశంలోని 554 రైల్వే స్టేషన్ ను మాడ్రన్ గా తీర్చిదిద్దుతూ ఆధునికరిస్తున్నారని తెలిపారు. అలాగే రైల్వే రోడ్డు ఓవర్ బ్రిడ్జీలు, అండర్ పాస్ నిర్మాణాల కోసం వేలకోట్లు రూపాయలను మోడీ ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. తనుగుల - విలాసాగర్ అండర్ పాస్ నిర్మాణం వల్ల రవాణాకు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారి మనోజ్ కుమార్ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు జీడి మల్లేష్ లతో పాటు స్థానిక గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## భక్తిశ్రద్ధలతో బిజిగిరి షరీఫ్ గ్రామంలో షబేబరాత్ వేడుకలు



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

ముస్లింల పవిత్ర మాసమైన షాబాన్ సందర్భంగా జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామంలోని జామే మస్జిద్, హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహమతుల్లాహ్ అలై దర్గాలో ఆదివారం రాత్రి భక్తి పారవశ్యంతో ముస్లిం సోదరులు షబేబరాత్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. షాబాన్ మాసంలో మృతి చెందిన తమ పూర్వీకుల ఆత్మకు శాంతి చేకూర్చాలని వారి యొక్క సమాధుల వద్దకు వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జామే మస్జిద్ లో మత గురువులు మౌలానా నౌమాన్ హాష్మీ, మౌలానా యాసీన్, ఖాజా పాషా అల్లాహ్ సందేశాలను, ఖురాన్ లోని సూక్తులను వివరించారు. ప్రత్యేక నమాజ్ చదివించారు. అనంతరం ముస్లిం సోదరులు అందరూ కలిసి దర్గాలోని హజ్రత్ సయ్యద్ ఇంకుషావళి రహమతుల్లాహ్ ఆలై, హజ్రత్ సయ్యద్ ఆజ్మత్ షావళి రహమతుల్లాహ్ ఆలై సమాధులకు దర్శించుకుని చాదర్లు సమర్పించారు. ముస్లీం సోదరులు రాత్రంతా జాగరం చేశారు. ఈ వేడుకల్లో జమ్మికుంట మండలం మాజీ కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ అంకుషావళి, సయ్యద్ సమీర్, దర్గా కమిటి అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, దర్గా కమిటి ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం, దర్గా కమిటి కార్యానిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తాఫిక్ హుస్సేన్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ ఆకడమీచైర్మన్‌గా శ్రీనివాస్‌రెడ్డి నియామకం

**తెలంగాణ మీడియా బలోపేతం అవుతుంది : రాష్ట్ర నేత తుమ్మేటి**



**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:**

నాటి ఉమ్మడి రాష్ట్రం మొదలుకుని, నేటి తెలంగాణ రాష్ట్రంలో పత్రిక రంగంలో ఆపరమైన అనుభవం కల్గిన సీనియర్ పాత్రికేయ సంపాదకుడు ఐజెయు జాతీయ అధ్యక్షుడైన కె శ్రీనివాస్‌రెడ్డిని తెలంగాణ మీడియా ఆకడమీ చైర్మన్‌గా నియమిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేయడం శుభాపరిణామామని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నేత తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. ఈ మేరకు సమ్మిరెడ్డి హైద్రాబాద్ బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్‌క్లబ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సమ్మిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ మీడియా ఆకడమీ చైర్మన్‌గా తెలంగాణ ప్రభుత్వం నియమించడం పాత్రికేయులకు పాత్రికేయవృత్తికి మరింత నమ్మకం భరోసా కల్గిందన్నారు. పత్రికరంగంలో మరిన్ని విలువలు పెరగడానికి పాత్రికేయ వృత్తి సామాజిక బాధ్యతగా నిర్వహించడానికి మీడియా రంగాన్ని మరింత బలోపేతం శ్రీనివాస్‌రెడ్డి చేస్తాడని సమ్మిరెడ్డి ఆశాభావం వ్యక్తం చేసారు. శ్రీనివాసరెడ్డిని ప్రెస్ ఆకడమీ చైర్మన్‌గా నియమించిని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి సమ్మిరెడ్డి ఒక ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని విధాల కృషి చేస్తుందని సమ్మిరెడ్డి పేర్కొన్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రం నుండి కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యం అనిల్‌కుమార్ యాదవ్ రాజ్యసభ సభ్యునిగా ఎంపికైన సందర్భంగా ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి సమ్మిరెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## మడిపల్లి ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ రజని



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా జమ్మికుంట మండల తహశీల్దార్ రజని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా జమ్మికుంట ఎంపిడివో కొప్పెల భీమేష్ కొనసాగారు. మండలంలోని అంకుషాపూర్, మడిపల్లి గ్రామ ప్రత్యేక అధికారిగా తహశీల్దార్ రజని బాధ్యతలు నిర్వహిస్తారు. ప్రత్యేక అధికారిగా బాధ్యతలు స్వీకరించిన తహశీల్దార్ రజని మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలన్నా పరిశుభ్రంగా ఉండాలన్న ప్రజల భాగస్వామ్యం అవసరమని అన్నారు. కొత్త పాలకవర్గం ఏర్పాటు అయ్యే వరకు గ్రామ అభివృద్ధికి తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, పాలకవర్గం అధికారులకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాజా, మాజీ సర్పంచ్ మూగల పరుశరాములు, మాజీ ఉప సర్పంచ్ పోషిని సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ న్యూస్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటి ఎన్నిక



**జమ్మికుంట, ప్రభాత వార్త:**

గుడ్ న్యూస్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జమ్మికుంట మండలం అధ్యక్షునిగా వడ్లూరి ఏ. పప్రా, కార్యదర్శిగా కలకోట స్టీఫెన్ రాజ్, ట్రెజరర్‌గా కలకోట సత్యరాజు లను ఎన్నుకున్నారు. అదే విధంగా ముఖ్య సలహదారునిగా తాళ్ళపల్లి జాషువా, వైస్ ప్రెసిడెంట్ కె. ప్రభాకర్, జాయింట్ సెక్రటరీ ఎం. మోజెస్, కమిటి సభ్యులు సిహెచ్ రాజు, రవీందర్ పాల్, యెహూషువ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటి సభ్యులు మాట్లాడుతూ.... క్రైస్తవ సోదరులకు ఎలాంటి ఆపద వచ్చినా అండగా నూతన కమిటి ఉంటుందని తెలిపారు. ఇటీవల క్రైస్తవులు అణిచివేతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ ప్రజలను సమానంగా నాయకులు చూడాలని, భద్రత కల్పించాలని కోరారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఎస్‌పి నాయకులు

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**

జమ్మికుంట మండలంలోని బిజిగిరిషరీఫ్ గ్రామానికి చెందిన రాచపల్లి కొమురయ్య అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను బిఎస్‌పి పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు వాసాల రామస్వామి పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పిస్తూ ధైర్యం చెప్పారు. బాధతప్త హృదయంతో పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల అధ్యక్షులు పంజాల దిలీప్ గౌడ్, వీణవంక మండల అధ్యక్షులు కొంగల కుమార్ యాదవ్, జమ్మికుంట పట్టణ నాయకులు మారేపల్లి అజయ్ కుమార్, బిజిగిరి షరీఫ్ గ్రామ బిఎస్‌పి నాయకులు రాచపల్లి రమేష్, చిట్యాల ప్రవీణ్, బిఎస్‌పి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నుల పంపిణీ



ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.

ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గిఫ్ట్ ఏ స్మైల్‌లో భాగంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ పంపించిన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను సోమవారం పంపిణీ చేశారు. విద్యార్థులు కష్టపడి చదివి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, కష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్ ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పిల్లి రేణుక కిషన్, జడ్పిటిసి లక్ష్మణ్ రావు, ఎంపిటిసి ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణాహరి, ఫ్యాక్స్ చైర్మన్ కృష్ణా రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు నీరటి రాజం, కోరుట్లపేట ఎంపిటిసి మధు, బిఆర్ఎస్ నాయకులు అశ్వక్, ఇర్ఫాన్, ప్రసాద్, సత్యం రెడ్డి, నాగరాజు, వినీత్, గణేష్, నాగరాజు, ప్రమోద్, స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇపి గ్రీసర్ హెల్పర్ ఎంపికకై పరీక్ష నిర్వహణ



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌లో హెచ్ఇఎంఎం మజ్దూర్‌గా పని చేస్తున్న ఇంటర్నల్ ఉద్యోగులకు ఇపి గ్రీసర్ హెల్పర్ పదోన్నతి ఎంపికకై పరీక్షను సోమవారం నిర్వహించారు. 22 ఇపి గ్రీసర్ హెల్పర్ టి అండ్ ఎస్‌గ్రేడ్ ఇ ఖాళీలకు గాను హెచ్ఇఎంఎం మజ్దూర్‌గా 5 సంవత్సరాల అనుభవం కలిగిన వారికి పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు 32 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని పరీక్షకు హాజరయ్యారు. కమిటీ సభ్యులు, ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డివైఎస్ఇ శ్రీధర్, డివైపిఎం వేణుగోపాల్ తదితరులున్నారు.

## సివిల్ రైట్స్ డేను నిర్వహించాలని వినతి



యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఈ నెల 29న రామగిరి తహశీల్దార్ కార్యాలయంలో సివిల్ రైట్స్ డేను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆర్ఐ రాజబాబుకు ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రామగిరి మండల ప్రధాన కార్యదర్శి బూడిద సమ్మయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సురేష్‌లు సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఎస్సీ, ఎస్టీల సాధక, బాధకాలు, అణగారిన వర్గాల ప్రజలు గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా, నిర్వహించే సివిల్ రైట్స్ డేను పకడ్బందీగా చేపట్టాలని కోరారు. వినతి అందించిన వారిలో కమాన్‌పూర్ మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు కనకయ్య, రామస్వామి, రామగిరి రమేష్ తదితరులున్నారు.

## కారుణ్య నియామకాల వయో పరిమితి పెంపు

## - త్వరలో యాజమాన్యం నుంచి సర్క్యులర్

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో కారుణ్య నియామకాల విషయంలో డిపెండెంట్ల వయో పరిమితిని యాజమాన్యం పెంచనున్నట్లు ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐఎన్‌టియుసి యూనియన్ తరుపున తాను పలు మార్లు చేసిన కృషి ఫలితంగా ఇది సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. కారుణ్య నియామకాల వయో పరిమితి 30-40 ఏళ్లకు పెంచేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. దీనిపై సింగరేణి యాజమాన్యం నుంచి త్వరలోనే సర్క్యులర్ రానుందని ఆయన పేర్కొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ ద్వారానే అంబేద్కర్ ఆశయం సఫలీకృతం

## - మార్చి 5న గోదావరిఖనికి మంద కృష్ణ రాక



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఎస్సీ వర్గీకరణ ద్వారానే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయం సఫలీకృతం అయినట్లని ఎంఆర్‌పిఎస్ జిల్లా ఇన్‌ఛార్జి కల్వల శరత్ అన్నారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 5న పెద్దపల్లి పార్లమెంట్ ముఖ్య కార్యకర్తల సమావేశం గోదావరిఖని పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ రానున్నారని తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్‌లోని ఎంఆర్‌పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మంతిని చందు, నాయకులు పొట్ల రమేష్, మడిపల్లి దశరథం, పల్లె బాపు, దాసరి కిషన్, కాంపల్లి శ్రీనివాస్, మాతంగి కుమార్, ఇరుగురాల శివకుమార్, అడ్లూరి రాము, పుల్లూరి కొంరయ్య తదితరులున్నారు.

## ప్రజా పాఠశాల విద్యా ట్రస్ట్ ఏర్పాటు



గోదావరిఖని, ప్రభాతవార్త.

ప్రజా పాఠశాల ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రజా పాఠశాల ఎడ్యుకేషన్ ట్రస్ట్ సంస్థలు కలిసి ప్రజా పాఠశాల విద్యా ట్రస్ట్‌గా ఏర్పాడ్డాయని చైర్మన్ జె.చలపతి రావు తెలిపారు. సోమవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సొసైటీ, ట్రస్ట్ రిజిస్ట్రేషన్‌లను చట్టపరంగా రద్దు చేసుకోవాలని, పరస్పరంగా నడుస్తున్న కేసులను ఉపసంహరించుకోవాలని, స్థిర, చరాస్తులను నూతనంగా ఏర్పడిన ప్రజా పాఠశాల విద్యా ట్రస్ట్ పేరున బదిలీ చేయాలని ఏకగ్రీవంగా ఈ సందర్భంగా తీర్మానం చేసుకున్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రజా పాఠశాలలో ఒకటి నుంచి ఏడోవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో డిజిటల్ క్లాసులు జరుగుతాయని, ఆధునాతన, ఉన్నత ప్రమాణాలతో సుశిక్షితులైన, అనుభవం కలిగిన అధ్యాపకులతో అత్యంత తక్కువ ఫీజులతో అందరూ భరించగలిగే విధంగా విద్యనిందిస్తామని, రామగుండం పారిశ్రామిక ప్రాంత ప్రజలు మీ పిల్లలను పాఠశాలలో చేర్పించాలని కోరారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు భిన్నంగా ప్రజా పాఠశాల విద్య, విజ్ఞానం, వినోదాన్ని అందిస్తుందని, సామాజిక, సాంస్కృతిక చైతన్యంతోపాటు సాంకేతిక కంప్యూటర్ విద్యను ఉచితంగా అందిస్తామని, ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మేనేజింగ్ బి.బిక్షమయ్య, ట్రస్టీలు కె.రాజయ్య, ఎన్.రామయ్య, వై.యాకయ్య, ఈ.నరేష్, బి.రవికిరణ్, టి.శ్రీనివాస్, జి.సత్యనారాయణ రెడ్డి, బి.క్రాంతి కిరణ్, కె.లక్ష్మణమూర్తి, జి.రాములు, బి.అరుణ్ కేతన్ తదితరులున్నారు.

## ఓసిపి 3, సిహెచ్‌పిని సందర్శించిన గుర్తింపు సంఘం నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

ఓసిపి 3ని, సిహెచ్‌పిని సేఫ్టీ కమిటీ వారితో కలిసి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సిహెచ్‌పి బంకర్ వద్ద రక్షణ లేదని, డంపర్లు కోల్ డంప్ చేస్తుంటే ఎగుడుదిగుడు ఉండి ఇబ్బంది కరంగా ఉందని, ఫీడర్ క్యాబిన్‌లోకి వెళ్లి చూశామని, గ్లాసులో నుంచి కనిపించే పరిస్థితి లేదని, విపరీతమైన దుమ్ము, దూళితో ఉందని, లైటింగ్ అక్కడ లేకపోవడం, అదేవిధంగా 100 టన్నుల డంపర్ల పార్కింగ్ యార్డ్‌లో లైటింగ్ కూడా లేదని తెలిపారు. సరైన పార్కింగ్ విధానం లేదని, ఫేస్ టూ సిఎస్‌పిలో విపరీతమైన దుమ్ము, దూళి, గ్యాస్ వాసనతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా

# పెద్దపల్లి వార్త



## బస్టాండ్ స్లాబ్ పై పెచ్చు కూలి మహిళకు గాయాలు



సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని బస్టాండ్ స్లాబ్ పై పెచ్చు కూలి మహిళ తలకు తీవ్ర గాయమైంది. వివరాల్లోకి వెళ్తే స్థానికుల కథనం ప్రకారం పెద్దపల్లి జిల్లా ఓదెలకు చెందిన అల్లం రమ (45) ఓదెలకు వెళదామని బస్టాండ్‌లో కుర్చీపై కూర్చొని బస్సు కోసం వేచి చూస్తుండగా, బస్టాండ్ స్లాబ్ పై పెచ్చు ఒక్కసారిగా కూలి మహిళ తలపై పడటంతో మహిళకు తీవ్ర గాయమై రక్తస్రావం ఏర్పడింది. హుటాహుటిన అక్కడ ఉన్న వారు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, పరీక్షించిన వైద్యులు తలకు కుట్లు వేశారు. బాధిత మహిళ కుటుంబం వ్యవసాయం చేసుకొని జీవనం సాగిస్తున్నారు. సంఘటన తెలుసుకున్న కరీంనగర్ రెండో డిపో మేనేజర్ మల్లయ్య, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ ఎవిరావులు సుల్తానాబాద్‌కు చేరుకొని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించి, వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం కోసం అధికారులు కరీంనగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. గతంలో కూడా ఎన్నో సార్లు స్లాబ్ పై పెచ్చులు కూలి పలు సంఘటనలు జరిగిన విషయాలు కోకొల్లలుగా ఉన్నాయి. అయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం కొసమెరుపు.

## పెళ్లి కావట్లేదని ఉరేసుకొని యువకుడు మృతి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మున్సిపల్ పరిధిలోని శాంతి నగర్‌కు చెందిన కోట నరేష్ (25) అనే యువకుడు కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. కొంత కాలంగా యువకునికి వివాహం కావట్లేదని మనోవేదనకు గురై సోమవారం ఉదయం తన నివాసంలో ఉరివేసుకొని మృతి చెందాడు. తండ్రి రాజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయేందర్ తెలిపారు.

## మీడియా అకాడమీ చైర్మన్‌గా శ్రీనివాస్ రెడ్డి నియామకం అభినందనీయం

గోదావరిఖని, ప్రభాతవార్త.



జర్నలిస్టు ఉద్యమం బలోపేతానికి నిరంతరం పాటు పడుతున్న ఐజెయు అధ్యక్షులు కె.శ్రీనివాస్ రెడ్డిని తెలంగాణ ప్రభుత్వం మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించడం పట్ల ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు ద్దెల దినేష్ అభినందనలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాస్ రెడ్డిని కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమితులైన కె.శ్రీనివాస్ రెడ్డికి సిపిఐ నాయకులు కనకరాజ్ అభినందనలు తెలిపారు.



యాజమాన్యం ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ఏఐటియుసి చేయబోయే పోరాటాలకు యాజమాన్యమే బాధ్యత వహించాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి రాజారత్నం, జిగురు రవీందర్, ఎజ్జె రాజయ్య, ఫిట్ సేఫ్టీ కమిటీ సభ్యులు మహేందర్, పోషన్న, ప్రసన్న, రవీందర్, శ్రీకాంత్, రమేష్ తదితరులున్నారు.

# మరో రెండు గ్యారంటీల అమలుకు రాష్ట్ర సర్కార్ శ్రీకారం

**- 500 లకే గ్యాస్ - 200 యూనిట్ల ఉచిత విద్యుత్**

**- మాట తప్పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

**- డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి**



చొప్పదండి ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం మరో రెండు గ్యారంటీలను అమలు చేసేందుకు శ్రీకారం చుట్టిందని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కొమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు చొప్పదండిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 4 కోట్ల సబ్బండ వర్గాల ప్రజల అకాంక్షలకు అనుగుణంగా ఏర్పాడిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో అధికారంలోకి రాగానే రెండు గ్యారంటీలను కాంగ్రెస్ పార్టీ అదినేత సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా బహుమతిగా ఇచ్చి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లా చేవేళ్లలో మరో రెండు గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు అంకురార్పణ చేస్తున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 200 యూనిట్ల విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలెండర్ పథకాలను జాతికి అంకితం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించడం హర్షనియమన్నారు. ఇటీవల కాలంలో కెటిఆర్ మాట్లాడిన తీరు చూస్తు ఉంటే అదికారం కోల్పోయిన బాధ స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డిని సిఎంగా ముందస్తు ప్రకటిస్తే కాంగ్రెస్‌కు 30 సీట్లు వచ్చేవన్న కెటిఆర్ మాటలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఎన్నికల ముందే ప్రకటిస్తే కాంగ్రెస్‌కు 94 సీట్లు వచ్చేవని అన్నారు. రాబోయే ఎన్నికల్లో నీ అయ్యా కొడుకులకు, బావకు దమ్ము దైర్యం ఉంటే కెసిఆర్‌ను కరీంనగర్ నుండి కవిత నిజామబాద్ నుండి, నువ్వు మల్కాజ్‌గిరి నుండి, మీ బావను మెదక్‌లో పోటీ చేయాలని సవాల్ విసిరారు. అప్పుడే రేవంత్ రెడ్డి దమ్ము కల్వ కుంట్ల కుటుంబానికి మరోసారి తెలుస్తుందని అన్నారు. పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనను బొంద పెట్టింది దమ్మున్న రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కనుమరుగు కావడం ఖాయమని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే మంచిదని హితువు పలికారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలశాఖ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణశాఖ అద్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్, మహిళా పట్టణ అద్యక్షురాలు గుంటి స్వరూప, కౌన్సిలర్లు పెరుమాండ్ల మానస గంగయ్య గౌడ్, నాయకులు గుర్రం రమేష్‌గౌడ్, కేతిరెడ్డి మణిశంకర్ రెడ్డి, దూస అనసూయ, కైలసపతి, అదిరెడ్డి, సోమిడి శ్రీనివాస్, శేఖర్, అకిల్, నిట్టు వేణు, విద్యాసాగర్, నందికొండ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా ఏర్పాటు కోసం నిధులు మంజూరు



రామడుగు ప్రభాతవార్త:
మండలంలోని గోపాల్‌రావుపేట గ్రామంలో ఏర్పాటు చేస్తున్న జాతీయ జెండా కోసం కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్ మూడు లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారు. సోమవారం ఇందుకు సంబందించిన ప్రొసిడింగ్ పత్రాలను బిజేపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు జిన్నారం విద్యాసాగర్ ఆధ్వర్యంలో నేచ్చర్ యూత్ క్లబ్ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండా కమిటీ సభ్యులు ఎంపి బండి సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల ప్రధాన కార్యదర్శి పోచంపల్లి నరేష్, యువమోర్చా మండల ఉపాధ్యాక్షులు బండారి శ్రీనివాస్ నేచర్ యూత్ క్లబ్ అద్యక్షులు కాసారపు పర్శరామ్ యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## కేసీఆర్ హయంలో నయా నిజాం నిరంకుశ పాలన

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



రామడుగు ప్రభాతవార్త:
మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయంలో నయా నిజాం నిరంకుశ పాలన కొనసాగిందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆరోపించారు. 2013 అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించినప్పుడు తెలంగాణ రాష్ట్రంలో మిగులు బడ్జెట్ ఉందని ముఖ్యమంత్రిగా కెసిఆర్ బాద్యతలు స్వీకరించిన తర్వాత అడ్డగోలు అప్పుల్లో కూరుకుపోయి దివాలా రాష్ట్రంగా మారిందని విమర్శించారు. సోమవారం మండలంలోని 20 గ్రామాల్లోకి కోటి 25 లక్షల సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీలను పక్కా ప్రణాళికతో అమలు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పూర్తి చేసేందుకు సిద్దంగా ఉన్నారని తెలిపారు. ప్రజా పరిపాలన కోసమే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని రాబోయే రోజుల్లో చొప్పదండి నియోజకవర్గాన్ని జిల్లా మంత్రుల సహాయంతో అన్ని విధాల అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల తిరుపతి దేవస్థానానికి వెళ్లే రైలు

**- భక్తులకు ప్రతి రోజూ పెద్దపల్లి నుంచి వెళ్లే విధంగా చూడాలి**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.
పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం ఏర్పాటు చేసిన సభలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావుపాల్గొని మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా కేంద్రం నుంచి శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానానికి నిత్యం వేలాది మంది భక్తులు దైవ దర్శనం కోసం తిరుపతికి వెళ్తూ ఉంటారని, దీంతో తిరుమల తిరుపతి దేవస్థానానికి, అదేవిధంగా కేంద్రానికి రైల్వే మార్గం ద్వారా ప్రయాణికులు కోట్లట రూపాయలు చెల్లిస్తున్నారని ఎమ్మెల్యే విజయ రమణా రావు అన్నారు. అదేవిధంగా తిరుమల దేవస్థానానికి ప్రతి రోజూ పెద్దపల్లి జిల్లా ప్రజలు దైవ దర్శనం కోసం కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పెద్దపల్లి రైల్వే స్టేషన్ నుంచి ట్రైన్ ప్రతి రోజూ తిరుపతి దేవస్థానానికి వెళ్లే విధంగా రైల్వే శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలని, అదేవిధంగా పెద్దపల్లి, కొత్తపల్లి, ఓదెల రైల్వే స్టేషన్‌లో ప్రయాణికుల కోసం పలుమౌళిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. అనంతరం ప్రొటోకాల్ విషయంలో పెద్దపల్లి సీనియర్ బిజెపి నాయకులు తమను స్టేజ్‌పైకి పిలవడంలేదని పలువురు బిజెపి నాయకులు సభ నుంచి బైకాట్ చేసి వెళ్లిపోయారు. వీరిలో శీలారపు పర్వతాలు, మేకల శ్రీనివాస్ యాదవ్, అక్కెపెల్లి క్రాంతి కుమార్, పల్లె సదానందం, కావేటి రాజగోపాల్ ఉన్నారు. అమృత్ భారత్ స్టేషన్ పకథంలో 554 రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి జిల్లా రైల్వే స్టేషన్ ఉండటంతో రైల్వే స్టేషన్ 22 కోట్ల రూపాయల నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణా రావు పాల్గొని, పలు పోటీల్లో విజేతలుగా నిలిచని విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం ప్రదాని వీడియో కాన్ఫరెన్సింగ్ మాధ్యమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు, జిల్లా వైస్ చైర్ పర్సన్ మండిగా రేణుక, పెద్దపల్లి మున్సిపల్ చైర్పర్సన్ దాసరి మమత రెడ్డి పాల్గొన్నారు.



# చొప్పదండి వార్త



## ఆర్‌సిఒను కలిసిన పెరెంట్స్ కమిటి



చొప్పదండి ప్రభాతవార్త:
సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల ప్రాంతీయ సమన్వయ అధికారిణి చొప్పదండి బాలికల గురుకుల పెరెంట్స్ కమిటి సభ్యులు సోమవారం కలిశారు. అన్ని గురుకులాలలో కూరగాయలు, గుడ్లు, మాంసం, తదితర బిల్లులు గత ఐదు నెలలుగా చెల్లించడం లేదని సాధ్యమైనంత తొందరగా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కమిటి సభ్యులు ఆర్‌సిఒను కోరారు. ఈ మేరకు వారు స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుకుల పెరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్, ప్రధాన కార్యదర్శి సానాది వెంకటేష్, కోశాధికారి బుత్కూరి శంకర్, సభ్యులు విజయ, అజయ్‌కుమార్, సుధాకర్, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో పిఎం కిసాన్



చొప్పదండి ప్రభాతవార్త:
రైతులకు అందుబాటులో పిఎం కిసాన్ సేవలు ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి వంశీకృష్ణ తెలిపారు. ఈ మేరకు అన్ని రైతు వేదికలలో గ్రామ పంచాయితీలలో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పోస్టల్ సిబ్బంది సహాకారంతో కిసాన్ లబ్దిదారులకు పోస్టల్ అకౌంట్, ఆధార్ లింకు చేయడం జరుగుతుందని తెలిపారు. పిఎం కిసాన్ కింద రైతులకు ఆరువేల రూపాయల అందలాంటే తప్పకుండా ఆదార్ లింకు చేసుకోవాలని తెలిపారు. ఈ సేవలు మంగళవారం, బుదవారం రెండు రోజులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు వీటిని వినియోగించుకోవాలని కోరారు.

## ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం

**- జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్**



రామడుగు ప్రభాతవార్త:
రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలులో పూర్తి స్థాయిలో శ్రద్ద వహించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 100 రోజులలోపే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని జిల్లా బిసి సెల్ చైర్మెన్ పులి ఆంజనేయులు గౌడ్ అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుంటామని దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని చేసుకోవాలని ఆయన కోరారు.

## లక్ష్యం చేరుకోవాలంటే సాధన ముఖ్యం: డిఇఓ నారాయణరెడ్డి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాంలటే కఠిన సాధన అవసరమని జిల్లా విద్యాధికారి డా॥కె.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్‌లోని జయశ్రీ ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బిసి సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ వసతి గృహాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం-ప్రేరణ తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చదువు, భవిష్యత్తు పట్ల విద్యార్థినీ, విద్యార్థులు తీసుకోవాల్సిన నిర్ణయాలు, జాగ్రత్తలపై అవగాహన కలిగించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రేరణ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలంటే సరైన ఆలోచనతో సాధన ముఖ్యమని, ఇందుకోసం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది గొప్పవారి జీవితాలను గమనిస్తే చదువు, శిక్షణ, కఠోర శ్రమ, అకుంఠిత దీక్ష ఒక ఇంధనంగా ఉపకరించాయన్నారు. సామాజిక మాధ్యమాల వాడకం పెరిగినందున విద్యార్థులు వాటిపై మొగ్గు చూపి తమ విలువైన సమయాన్ని కోల్పోవద్దన్నారు. అవసరం మేరకే సామాజిక అంశాలను వినియోగించుకోవాలాన్నారు. ప్రముఖ సైకాలజిస్ట్ డా॥పి.లక్ష్మణ్ జీవితంలో విజయం సాధించాలంటే ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలంటే తీసుకునే నిర్ణయాలు, సాధనల పట్ల విద్యార్థినీ విద్యార్థులకు తనదైన శైలిలో అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్మీడియట్ జిల్లా అధికారి రమణి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి జయపాల్‌రెడ్డి, ఎంఇఓ నాగవర్ధన్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్స్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

## ఉర్సు ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

*సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



సంస్థాన్‌నారాయణపురం మండలం రాచకొండలోని హాజ్రత్ గాలిబ్ షాహిద్ దర్గా ఎంతో ఆద్యాత్మికతను సంచరించుకుందని, చరిత్రాత్మకు నిలయంగా ఉందని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. మార్చి 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించే ఉర్సు ఉత్సవాల సందర్భంగా రూపొందించిన వాల్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. రాచకొండ ప్రాంత ప్రకృతి అందాలు ఊటి అందాలను తలపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, జక్కిడి బాల్‌రెడ్డి, బాలు నాయక్, మాజీ సర్పంచు కొన్‌రెడ్డి నర్సింహా, ఎండి.నహీమ్ షరీఫ్, జక్కిడి చంద్రారెడ్డి, ఉప్పల కృష్ణ, ముస్తాఫాఖాన్, సుర్కంటి జనార్ధన్‌రెడ్డి, పాశం రాములు, వృద్దుల సంఘం అధ్యక్షులు పాశం ధర్మయ్య, ఉప్పల రాజయ్య, ఉబ్బు రాచకొండ రవి నాయక్, జనగాం అంజయ్య, చిలివేరు గాలయ్య, జక్కిడి మల్లారెడ్డి, జక్కా భూషణ్, ఇమ్రాన్, భిక్షం, లాలు నాయక్, మహబూమియా, మసీదు చైర్మన్ ఎండి.యూసుఫ్, భూపని సంజీవ, ఏపూరి గోపాల్, కట్ట లింగయ్య, ఎట్టయ్య తదితరులున్నారు.

## గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం - త్రిపురం అంజన్‌రెడ్డి

*గరిడేపల్లి,పిబ్రవరి 26 ప్రభాతవార్త*



మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు.మండలంలోని వెలిదండ గ్రామంలో సోమవారం ఆయన 10లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో ప్రధానంగా అంతర్గత రోడ్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలానికి రెండున్నర కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్‌ఆర్‌ఈజిఎస్ పథకం కింద మంజూరయిన నిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. రహదారుల విషయంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెడతారని, దీనిలో భాగంగానే గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ మేకల నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు చెనగాని సాంబయ్య, రాములు, నర్సింహారావు,సర్పంచు ఆదూరిపద్మకోటయ్య, చెనగాని మట్టయ్య, వీసాల వెంకటేశ్వర్లు, జనం కోటేశ్వరరావు, ఉపసర్పంచు జగన్, వల్లపుదాసు రాజు, ఎంపిటిసిలు సందీప్,పరమేష్, వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న, బెల్లంకొండ మోహనరంగా, గుండు ఓంకార్, కిరణ్, నరహరి, సైదులు, రవి, సైదులు, లుకాస్, కనకయ్య, రామారావు, తిరపయ్య, శేఖర్, పీటర్, వినయ్, లక్ష్మయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎంపిపి తాడూరి

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో అధికారులే ప్రత్యేక చొరవతో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్యలను అదిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, తహాశీల్దార్ హరిక్రిష్ణ, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

*చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం కానుగు శ్రీను-అంజమ్మ దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార ్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, మధు, మారగోని శ్రీనివాసులుగౌడ్, నర్సింహా, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామికి వెండి గొడుగు బహుకరణ

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలోని పడమటి సోమారం గ్రామంలోని శ్రీ లింగ బసవేశ్వర స్వామి వారికి పడమటి సోమారం గ్రామానికి చెందిన ఎన్‌ఎఫ్‌సి కౌన్సిలర్ కొమ్మగోని రమాదేవి-మహిపాల్‌గౌడ్ దంపతులు స్వామి వారికి సుమారు రూ.6 లక్షలతో తయారు చేసిన వెండి గొడుగును సోమవారం ఆలయ చైర్మన్ సందిగారి బస్వయ్య, ఎండోమెంట్ అధికారి నరేందర్‌రెడ్డిలకు అందజేశారు. అనతంరం ఆలయ కమిటీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆలేటి బలరాం, ఆల్వ గోపాల్‌రెడ్డి, వంటల శ్రీశైలం, నడికుడి వెంకటేశం, బుర్రి శివలింగం, గోరికంటి సుజాత, ఎన్స్ అఫిషియో సభ్యులు రాంసింగ్, ఆలయ పూజారి పుణ్యాసింగ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆలేటి రామ కొండల్, ఆల్వ రామకృష్ణారెడ్డి, బద్దం అంజయ్య, తంతరపల్లి ప్రదీప్‌గౌడ్, సందిగారి చందు, మల్లేశం, గండు రాజు తదితరులున్నారు.

## ఆలయంలో ప్రత్యేక పూజలు

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలం బట్టుగూడెంలోని పాల్వాయిగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయ స్వామి దేవాలయంలో విగ్రహా ప్రతిస్టా కార్యక్రమాల్లో సోమవారం డిసిసి నాయకులు పోట్లోళ్ల శ్యామ్‌గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ గడ్డం బాలక్రిష్ణగౌడ్, రామస్వామి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

## ఘనంగా రాజరాజేశ్వరీ కల్యాణ మహోత్సవం

*బీబీనగర్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*



బీబీనగర్ మండలంలో చెరువు కట్ట వద్ద గల శ్రీ భకా ్తంజ నేయరాజరాజేశ్వర దేవాలయంలో సోమవారం రాజ రాజేశ్వరీ స్వామి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గోళి పింగల్‌రెడ్డి, మాజీ సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు.

## ఈ నెల 29న హుండీల లెక్కింపు

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త*

పరమేశ్వరుని పుణ్యక్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీలను ఈ నెల 29న ఆలయ మహామండపంలో లెక్కించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ తెలిపారు.

# రైతుల ధాన్యాన్ని కటింగ్‌ల పేరుతో దోస్తే ఊరుకునేది లేదు

## – ఎమ్మెల్యే చింతకుంట

**ఎలిగేడు,ప్రభాతవార్త :** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని సహకార సంఘాల కొనుగోలు కేంద్రాల్లో ఐకెపి కేంద్రాల్లో కటింగ్‌ల పేరుతో రైతుల ధాన్యాన్ని దోచుకుంటే ఊరుకునేది లేదని పెద్దపల్లి ఎమ్మెల్యే చింత కుంట విజయరమణారావు అన్నారు. సోమవారం ఎలిగేడు మండలం రాములపల్లె గ్రామంలో 12 లక్షల ఎంజిఎన్‌ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించుకున్న అంతర్గత సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ రైతులకు ట్రక్ షీట్ ఇవ్వాలని ప్రతిపక్షంలో ఉన్నప్పటినుండి పోరాటం చేస్తున్నానని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొంతమంది మిల్లర్లతో కుమ్మక్కై కటింగ్‌ల పేరు మీదు కమిషన్లు దండుకుంటున్నారని ఎవరినీ వదిలి పెట్టేది లేదన్నారు. రైతులకు కటింగ్ లేకుండా కొనుగోలు చేయడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని గ్రామాల్లో ఎక్కడ సీసీ రోడ్లు అవసరం ఉన్న నా దృష్టికి తీసుకువస్తే ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్లు నిర్మాణం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో



జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగా రేణుక రాజనరసయ్య, ఎంపీడీవో వై. భాస్కరరావు, ఎంపీవో అనిల్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ యూత్ కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు, నాయకులు వెంకటేశ్వరరావు, రమేష్, లక్ష్మణ్, పరశురాములు గౌడ్, అమ్ముల రమేష్, బూర్ల సత్యనారాయణ, దేవరాజ్ శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిగౌడ్, లతూ పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌరహక్కుల దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలి



– తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన ప్రజాసంఘాలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

ప్రతినెల చివరి తేదిన నిర్వహించే పౌరహక్కుల దినోత ్సవాన్ని నామ మాత్రంగా కాకుండా పకడ్బంధీగా నిర్వహించాలని ప్రజాసంఘాల నాయకులు సోమవారం తాహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ పౌరహక్కుల దినోత్సవాన్ని అధికారులు నామమాత్రంగా నిర్వహిస్తున్నారని దీనిని ప్రతిష్టాత్మకంగా నిర్వ హించాలని వారు డిమాండ్ చేశారు. పౌరహక్కుల దినోత ్సవంలో భాగంగా మండల స్థాయిలో అని ్న శాఖల అధికారులు పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని అదేవిధంగా దళితులు, గిరిజనులు బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎదుర్కొంటున ్న సమస్యలను అధ్యాయనం చేయాలని వారు కోరారు. ప్రతి సమస్యపైన సమీక్ష నిర్వహించి సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్‌ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం మంథని మండల కనీ ్వనర్ కాసిపేట పోశం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, దళిత ప్రజాసంఘాల నాయకులు కన్నూరి బాపు, తోకల మల్లేష్, అక్కపాక కుమార్, రామగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం - త్రిపురం అంజన్‌రెడ్డి

గరిడేపల్లి,ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెలిదండ గ్రామంలో సోమవారం ఆయన 10లక్షల నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామాల్లో ప్రధానంగా అంతర్గత రోడ్ల విషయంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మండలానికి రెండున్నర కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఎన్‌ఆర్ఈజిఎస్ పథకం కింద మంజూరయిన నిధులతో గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మిస్తున్నట్లు తెలిపారు. రహదారుల విషయంలో మంత్రి ప్రత్యేక దృష్టి పెడతారని, దీనిలో భాగంగానే గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు. కార్యక్రమంలో మలిదశ ఉద్యమకారుల జిల్లా కన్వీనర్ మేకల



నాగేశ్వరరావు, గ్రామ అధ్యక్షులు చెనగాని సాంబయ్య, రాములు, నర్సింహరావు, సర్పంచు ఆదూరిపద్మకోటయ్య, చెనగాని మట్టయ్య, వీసాల వెంకటేశ్వర్లు, జనం కోటేశ్వరరావు, ఉపసర్పంచు జగన్, వల్లపుదాసు రాజు, ఎంపిటిసిలు సందీప్, పరమేష్, వీసాల నాగరాజు, చెనగాని వెంకన్న, బెల్లంకొండ మోహనరంగా, గుండు ఓంకార్, కిరణ్, నరహరి, సైదులు, రవి, సైదులు, లుకాస్, కనకయ్య, రామారావు, తిరపయ్య, శేఖర్, పీటర్, వినయ్, లక్ష్మయ్య, రమేష్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్దే లక్ష్యంగా నిరంతర కృషి : ఎంపిపి తాడూరి

చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నామని ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపిపి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచుల పదవి కాలం ముగియడంతో గ్రామాల్లో అధికారులే ప్రత్యేక చొరవతో ప్రజా సమస్యలపై దృష్టి సారించాలన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి సమస్యలను అదిగమించేందుకు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ఎంపిడిఓ సందీప్‌కుమార్, తహశీల్దార్ హరిక్రిష్ణ, వైస్ ఎంపిపి ఉప్పు భద్రయ్య, ఎంపిటిసిలు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

# శివ స్వాములకు కొనసాగుతున్న అన్నదానం

చౌటుప్పల్, ఫిబ్రవరి 26 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం కానుగు శ్రీను-అంజమ్మ దంపతులు శివదీక్షా పరులకు అన్నదానం చేశారు. ఈ కార ్యక్రమంలో శివ గురుస్వాములు ఆదిమూలం శంకర్, కుక్కల నర్సింహా, మధు, మారగోని శ్రీనివాసులుగౌడ్, నర్సింహా, సాయి, విగ్నేష్, భాను, అర్చకులు సంతోష్‌కుమార్, సేవకురాలు లక్ష్మమ్మ, శివ స్వాములు తదితరులున్నారు.



# మంథని వార్త

## ఐసీడీఎస్ కార్యాలయంలో ఆర్‌జెడి విచారణ

మంథని - ప్రభాతవార్త



మంథని ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపివో పద్మశ్రీ పైన పలు ఫిర్యాదుల మేరకు సోమవారం స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజినల్ జాయింట్ డైరక్టర్ జాన్సీలక్ష్మిబాయి విచారణ నిర్వహించారు. సిడిపివో పద్మశ్రీ పైన కొంతమంది సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా దానిపైన డిడబ్ల్యూవో విచారణ జరుపగా అతనిపైన కూడ ఆరోపణలు రావటంతో రాష్ట్ర కమీషనర్ ఆదేశాల మేరకు ఆర్‌జెడి విచారణ జరిపించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లను ఆమె విచారించి వివరాలు సేకరించారు. యాప్ ట్యాంపరింగ్‌పైన కందిపప్పు నల్ల బజారుకు తరలించటం పైన ఆర్‌జెడి సమగ్ర విచారణ జరిపించారు. కాగా విచారణ అంశాలను కమీషనర్‌కు వివరిస్తామని ఆమె తెలిపారు.

## బిట్టుపల్లి గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని మండలంలోని బిట్టుపల్లి గ్రామానికి మంజూరైన ఈజిఎస్ నిదులు రూ. 10లక్షలతో నిర్మించే సిసి రోడ్డుకు సోమవారం గ్రామశాఖ కాంగ్రెస్ అద్యక్షుడు పోగుల మహేందర్ మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాలతో కొబ్బరి కాయకొట్టి పనులు ప్రారంభించారు. మంత్రి శ్రీధర్‌బాబు మంజూరు చేసిన నిధులతో ఆసుపత్రి పక్క నుండి పోల్కమ్మకుంట వరకు సిసి రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. గ్రామానికి సిసి రోడ్డును మంజూరు చేయటం పట్ల కాంగ్రెస్ నాయకులు గువ్వల రాజమల్లు, పోగుల సాగర్, వేల్పుల శ్రీనివాస్, చెరుకు తోట భగత్, చిలువేరి రాజయ్య, తోటమల్లయ్య, వేముల రమేష్, పున్నం సదానందం, చెరుకుతోట రంజిత్. తోట సంజీవ్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన సదస్సు

**జూలపల్లి,ప్రభాతవార్త :** జూలపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం రోజున ఎంపీపీ కూసుకుంట్ల రమాదేవి ఆధ్వర్యంలో ఎంపిడివో పద్మజ, పంచాయతీ కార్యదర్శులకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో లేబర్ మొబైల్జేషన్, నర్సరీల నిర్వహణ, ఇంటి పన్నుల వసూళ్ల మీద చర్చిం చడం జరిగింది. ఈ కార్యక్రమం ఎంపీఓ కిరణ్, ఏపిఓ సదా నందం, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీకర్, ఈ పంచాయతీ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతిష్టాత్మకంగా సివిల్ రైట్స్ డే నిర్వహించండి

**- మామిడిపల్లి బాపయ్య,**

**బొంకూరి మధు**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సివిల్ రైట్స్ డేను పెద్దపల్లి మండలంలో ప్రభుత్వ అధికారులు అందరూ పాల్గొని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పెద్దపల్లి తహశీల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఫిబ్రవరి 29న సివిల్ రైట్స్ డేను తూతూ మంత్రంగా నిర్వహించకుండా తహశీల్దార్, ఎస్ఐ, ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని, జిల్లా కలెక్టర్ ఆదేశాలు పాటించకుండా కింది స్థాయి సిబ్బందిని సివిల్ రైట్స్ డేకు పంపించడం వల్ల దళితుల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్ట్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధులు తహశీల్దార్‌కు వచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సాధక బాధకాలు, అణగారిన వర్గల ప్రజలు గ్రామాల్లో వారు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించే దిశగా నిర్వహించే సివిల్ రైట్స్ డేను నిర్వహించాల్సి ఉన్నప్పటికీ కొంత మంది అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రధాన కులపరమైన సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్ని కులాలను సమన్వయం చేసేందుకు సివిల్ రైట్స్ డేను ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తుందని, గ్రామాలలో దళితుల మౌలిక సమస్యలను పరిష్కరించే విధంగా ఈ కార్యక్రమం నిర్వహించాలని, సివిల్ రైట్స్ డేలో మండలానికి సంబంధించిన అందరూ ప్రభుత్వ అధికారులు పాల్గొనాలని ఈ వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు, ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంఘం సీనియర్ నాయకులు చంటి (అరికెళ్ల) గణపతి, మాదిగ ఐక్యవేదిక నాయకులు పల్లె సదానందం తదితరులున్నారు.

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు

**- సిపిఐ జిల్లా కార్యదర్శి**

**తాండ్ర సదానందం**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

గిట్టుబాటు ధర కల్పించడానికి చట్టం చేయడంతోపాటు దేశ వ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాన్ని కోరుతూ దేశ రాజధాని ఢిల్లీలో జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో శాంతియుతంగా చేస్తున్న నిరసనలకు భారత కమ్యూనిస్ట్ పార్టీ పెద్దపల్లి జిల్లా సమితి పక్షాన సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం సంఘీభావం తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి కలెక్టర్ ద్వారా వినతి పత్రాన్ని సమర్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎలాంటి చిత్తశుద్ధి కనపరచడం లేదని, దేశ వ్యాప్తంగా రైతులకు సంబంధించి ప్రతి ముడి సరుకులపైన ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, జిఎస్‌టిల రూపంలో కేంద్రం మరింత భారం మోపుతుందని ఆరోపించారు. ఈ సమస్యలన్నింటికి గిట్టుబాటు ధర కల్పిస్తేనే పరిష్కారం దొరుకుతుందని సదానందం తెలిపారు. అంతేగాకుండా రైతులు ఎదుర్కొంటున్న అనేక న్యాయమైన సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, లేని పక్షంలో భారత కమ్యూనిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. భారత దేశంలో బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం బిజెపి హటావో దేశ బచావో నినాదాన్ని



ఇండియా కూటమి తీసుకొని రాబోయే ఎన్నికల్లో ప్రజా పాలన ఏర్పాటు చేయబోతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ మాజీ కార్యదర్శి గౌతం గోవర్ధన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కె.కనకరాజు, నాయకులు పెరుక సతీష్, మార్కపూరి సూర్య, ఆసాల నవీన్, కల్లెపల్లి అశోక్ తదితరులున్నారు.

## అన్ని రంగాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం

పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్



గంభీరావుపేట, ప్రభాతవార్త:

పది ఏళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో విఫలమయిందని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాపగారి రాజుగౌడ్ ఆరోపించారు. సోమవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. మిగులు బడ్జెట్‌తో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామిని బీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో రెండు గ్యారంటీలు ఇప్పటివరకే అమలు చేయగా, మరో రెండు గ్యారంటీలయిన గృహలక్ష్మి కింద 200 యూనిట్ల విద్యుత్, రూ. 500లకే గ్యాస్ సిలిండర్ మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే ఖచ్చితంగా అమలు చేసి తీరుతుందన్నారు. హామీలు నెరవేర్చని బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పిన వారికి బుద్ధి రాలేదని, అధికారం కోల్పోయిన వారు అహంకారంతో కాంగ్రెస్ పార్టీపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతుండడం వారి అవివేకానికి నిదర్శనమని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ పెదలకు అండగా నిలిచి పార్టీ ఏదైతే చెప్పిందే అది అమలు చేసి తీరుతుందన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంగి స్వామి, కొత్తపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు మేడ భాస్కర్, నాయకులు కాసా శ్రీనివాస్, గోపగారి లక్ష్మినారాయణగౌడ్, యెల్లె బాలకృష్ణ, బంగ్ల రాజుగౌడ్, ఎల్ల బాబురావు, ఏదుల్, గౌరిశంకర్, విఠల్‌గౌడ్, నాయక్, రాజిరెడ్డి, లింగారెడ్డి, నరేష్‌రెడ్డిలతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల విద్యార్థులకు వైద్య పరీక్షలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ఎనీమియా ముక్త్ భారత్‌లో భాగంగా గంభీరావుపేట మండలం దమ్మన్నపేట ఆదర్శ పాఠశాల మరియు ఇంటర్ విద్యార్థులకు సోమవారం వైద్య పరిక్షలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు బీపీ పరిక్షలు నిర్వహించారు. ఐరన్ తక్కువగా ఉన్న విద్యార్థులకు ఐరన్‌కు సంబంధించిన మందులు అందచేశారు. కార్యక్రమంలో వైద్యులు అఖిల్, ఫార్మాసీస్టు నరేందర్, ప్రిన్సిపాల్ బొంది రమేష్‌లతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ

గంభీరావుపేట, ప్రభాతవార్త:




బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ ఆదేశాల మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ కింద పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సోమవారం పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. గంభీరావుపేట మండలం వ్యాప్తంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయనున్న 478 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు అందచేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాపగారి వెంకటస్వామిగౌడ్, పెద్దవేణి వెంకటి, సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావులతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో ఆత్మహత్య

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామానికి చెందిన కంచం ప్రసాద్ (45) అనే వ్యక్తి అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని ముస్తాబాద్ ఎఎస్ఐ హెచ్.వెంకట రమణ తెలిపారు. కూతురు పెండ్లి, కొడుకు చదువు కోసం అప్పులు తేగా, తెచ్చిన అప్పులు ఏ విధంగా తీర్చాలోనని తరుచూ బాధ పడుతూ ఉండే వాడని, ఈ క్రమంలో మనస్థాపానికి గురై సోమవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఈ మేరకు భార్య కంచం సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న ఎఎస్ఐ తెలిపారు.

## మోతుకుల కుంట చెరువులో 3వేలకు పైగా చేపల మృతి

ముస్తాబాద్, ప్రభాతవార్త.



ముస్తాబాద్ మండలం తెర్లుమద్ది గ్రామంలోని మోతుకులకుంట చెరువులో సోమవారం 3వేలకు పైగా చేపలు మృతి చెందాయి. ఈ విషయాన్ని ముదిరాజ్ కులస్తులు తెలిపారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విషం కలపడం వల్లనే చేపలు మృతి చెందాయని వారు ఆరోపించారు. చెరువులో విషం కలిపిన దుండగులను పట్టుకొని శిక్షించాలని, నష్టపోయిన తమను ప్రభుత్వం ఆదుకోవాలని ముదిరాజ్ కులస్తులు కోరారు.

## బిరుదు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ స్పీకర్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, ఆయన సతీమణి బిరుదు సుశీల, తనయుడు సుల్తానాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్ బిరుదు సమత రాధాకృష్ణ కుటుంబ సభ్యులను తెలంగాణ మాజీ స్పీకర్ మధుసూదన చారి సోమవారం బిరుదు నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ స్పీకర్ బిరుదు రాజమల్లుతో ఉన్న సాన్నిహిత్యాన్ని, అనుబంధాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి కౌన్సెలర్ ఉప్పు రాజ్‌కుమార్, కందుకూరి ప్రకాష్ తదితరులున్నారు.

## ప్రేరణ తరగతులు విజయవంతం చేయాలి


మండల నోడల్ అధికారి చంటి గంగారాం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

పదవ తరగతి విద్యార్థులను ఉద్దేశించి తలపెట్టిన ప్రేరణ తరగతులను విజయవంతం చేయాలని మండల నోడల్ అధికారి చంటి గంగారాం కోరారు. మంగళవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ దత్తసాయి ఫంక్షన్ హాల్‌లో కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఇట్టి ప్రేరణ తరగతులకు జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్ ముఖ్య అతిధిగా హాజరు కానున్నట్లు తెలిపారు. అదేవిధంగా మధుసూధన్‌రెడ్డి, రాజేశ్వరశాస్త్రీ మోటివేటర్స్‌గా వ్యవహరించనున్నట్లు వెల్లడించారు. ఇట్టి కార్యక్రమానికి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవల్సిందిగా పేర్కొన్నారు.

## కరాటే పోటీలో మల్లన్నపేట విద్యార్థుల ప్రతిభ


గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఆదివారం కరీంనగర్‌లో జరిగిన అండర్ 14 విభాగంలో నిర్వహించిన కరాటే పోటీలలో మండలంలోని మల్లన్నపేట ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థినిలు భవ్యశ్రీ,సంజన,అనుశ్రీ బంగారు పథకాలని సాదించగా మదుశైని,ప్రణీత,వెండి పథకాలు సాధించారు.అక్షయ,కార్తీక,ప్రియ కాంస్య పథకాలను సాధించగా యమ్ఇవో జమునాదేవి విద్యార్థినిలను అభినందించారు.అనంతరం మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఇన్స్ట్రక్టర్ చిరంజీవి,గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ప్రజావాణిలోని ఆర్జీలను నిర్దిష్ట సమయంలో చర్యలు

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను నిర్దిష్ట సమయంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష తెలిపారు.సోమవారం ఐడివోసి సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఆర్జీలను ధరఖాస్తుదారుల నుండి కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ,ప్రజావాణిలో వచ్చిన ఆర్జీలను 30 రోజుల్లోగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని,అదే సమస్యపై ప్రతి వారం రాకూడదని తెలిపారు.సంబంధిత అధికారులు ఆర్జీదారునికి సమాధానం అందించడం జరుగుతుందని తెలిపారు.పించన్ల మంజూరు,భూ సమస్యలు, వ్యక్తిగత, కుటుంబ సమస్యలు,ఈ ప్రజావాణిలో (26) ఆర్జీలు రావడం జరిగాయని తెలిపారు.ఈ ప్రజావాణిలో జిల్లా అధికారులు,కలెక్టరేట్ వివిధ సెక్షన్ల పర్యవేక్షకులు,పరిపాలన అధికారి,సిబ్బంది పాల్గొన్నారు.




# ప్రజావాణి దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**



**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులకు ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యాక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుండి ప్రజ సమస్యలపై 29 దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సిరిసిల్ల,హైదరాబాద్‌లో నిర్వంహించిన ప్రజభవన్ వచ్చిన దరఖాస్తులు వివరాలను తెలియాజేయాలని అన్నారు. సమస్యలు పరిష్కరం కాని వివరాలను తెలుపాలని అన్నారు. ప్రభుత్వ శాఖల పరిధిలో సుప్రీం హైకోర్టుల కేసులు ఎన్ని పెండింగ్ ఉన్నాయ వాటి వివరాలను అందజేయాలని అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యాక్రమంకు అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని అన్నారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, జెడ్పి సిఈవో ఉమారాణి, డిఆర్‌డివో శేషాద్రి, డిపిఓ వీర బుచ్చయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



**అర్ధిక అక్షరాస్యత పోస్టర్ అవిష్కరణ...** అర్‌బిఐ రుపొందించిన అర్ధిక అక్షరాస్యత పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సమీకృత కార్యాలయంలో అవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేది నుండి మార్చి 1 వరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రతి సంవత్సరం నిర్వహించే ఆర్ధిక ఆక్షరాస్యత వారోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్,ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్ వీరాంజనేయిలు, యూబిఐ చీఫ్ మేనేజర్ ప్రేమ్ కుమార్, ఇండియాన్ బ్యాంక్ మేనేజర్ లోవరాజు, లీడ్ బ్యాంక్ పైనాన్షియల్ లిటరసి కౌన్సిల్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడాంను సందర్శించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, ప్రభాతవార్త:** కరీంనగర్ కలెక్టరేటు సమీపంలో ఉన్న ఈవీఎం గోడాంను సోమవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. ఈవిఎంల రెండవ లెవెల్ చెకింగ్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈవీఎంల తనిఖీ, మాక్ పోలింగ్‌పై అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఈవీఎంలను తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డిసి కిరణ్ ప్రకాష్, ఎమ్మార్వో రమేష్, కలెక్టరేట్ సూపరిండెంటింట్ శ్రీవాణి, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కే.రాజిరెడ్డి, బీజేపీ ప్రతినిధి ఎడమ సత్యనారాయణ రెడ్డి, సిపిఐ(ఎం) మిల్కురీ వాసుదేవ రెడ్డి, ఎంఐఎం బర్కత్ అలీ, టిడిపి కళ్యాడపు ఆగయ్య, బీఎస్పీ నేరెళ్ళ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే అది విద్య వల్లనే సాధ్యం

**- క్రమశిక్షణతో, ప్రణాళికతో చదివితే అనుకున్న లక్ష్యాలను చేరగలుగుతారు**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ముస్తాబాద్, ప్రభాతవార్త:** జీవితంలో ఉన్నత స్థానాల్లో ఉండాలంటే అది విద్య వల్లనే సాధ్యమని, దాని కోసం ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ప్రణాళికతో కష్టపడి చదవాలని, పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించడానికి మెడిటేషన్, యోగ వంటివి అలవర్చుకోవాలని విద్యార్థులకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దిశా నిర్దేశంచేశారు. ముస్తాబాద్ మండల పరిధిలోని పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ముస్తాబాద్ పోలీసు వారి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని మాతృశ్రీ గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడారు. విద్యార్థినీ, విద్యార్థులు జీవితంలో ఉన్నత విజయాలను చేరుకోవడానికి హార్డ్ వర్కే ప్రధాన అస్త్రమని, కష్టపడే తత్వమే విజయాల దరికి చేరుస్తుందని అన్నారు. ఏ పరిస్థితుల్లోనైనా తాము ఎంచుకున్న లక్ష్యం కోసం చేసే ప్రయత్నాలను మధ్యలో నిలిపివేయకుండా ఆత్మవిశ్వాసంతో క్రమశిక్షణతో, ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు. ప్రతి విద్యార్థి ఒకసారి చేసిన తప్పును మళ్లీ చేయకుండా ఆ తప్పుల నుంచి నేర్చుకొని విజయాలు సాధించాలని, విద్యార్థులు ఎప్పుడూ తమకు తామే పోటీ అనుకోవాలే తప్ప ఇతరులతో తమను తాము దేనిలోనూ పోల్చుకోవద్దని సూచించారు. పరీక్షలలో మార్కులు తక్కువ, మధ్యస్తంగా వచ్చిన ఎవరూ



బాధ పడనవసరం లేదని, గొప్ప గొప్ప స్థాయికి వచ్చిన వారంతా ఆవరేజ్ స్టూడెంట్స్ అన్న విషయాన్ని విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రతి విద్యార్థి ఒత్తిడిని అధిగమించడానికి యోగ, మెడిటేషన్, బుక్స్ చదవడం లాంటివి అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం ఎస్పీ మండల పరిధిలో గల పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, వాటర్ బాటిల్స్ అందజేశారు. ఎస్పీ వెంట డీఎస్పీ భీం శర్మ, సిఐ సదన్‌కుమార్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, సైకాలజిస్టులు స్వామి, శ్రీనివాస్, ప్రవీణ్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# గుండారం రిజర్వాయర్ నుండి ఆయకట్టు చివరి భూములకు సాగునీరందండి

**- సిఈ ని ఆదేశించిన మంత్రి శ్రీధర్‌బాబు**



**మంథని - ప్రభాతవార్త:** మంథని డివిజన్‌లోని ఎస్సారెస్పీ ఆయకట్టు చివరి భూములకు డి 83 కెనాల్ ద్వారవెంటనే సాగునీరు అందించే విధంగా గుండారం రిజర్వాయర్ నుండి నీటిని విడుదల చేయాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు సిఈ సుధాకర్‌రెడ్డిని సోమవారం ఆదేశించారు. డి 83 కెనాల్‌నుండి గుండారం రిజర్వాయర్ ద్వార కమాన్‌పూర్, ముత్తారం, రామగిరి, మందని మండలాల్లోని ఆయకట్టు చివరి భూములకు సాగునీటి మంగళవారం నుండి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కెనాల్ ద్వార నీటిసరఫరా జరిగే సమయంలో మోటర్ల ద్వార నీటిని తీసుకునే విధంగా ఎవరూ చేయకుండా సిబ్బందితో పర్యవేక్షణ చేయించాలన్నారు. పర్మిషన్ లేని మోటర్లకు విద్యుత్ కట్ చేయాలని ఆయన ఆదేశించారు. ఆయకట్టు చివరి రైతు భూమికి సాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఈ విషయంలో ఏలాంటి నిర్లక్ష్యం చేయవద్దని రైతుల పంటలను కాపాడుకోవల్సిన భాద్యత తమపైన ఉందన్నారు. రైతులు కాలువల ద్వార వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.

# నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

**- కింది స్థాయి ఉద్యోగుల నుంచే శ్రీకారం చుట్టండి**

**- అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్,ప్రభాతవార్త:** జిల్లాలోని నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అధికారులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో న్యూ ఇండియా లిట్రసి ప్రోగ్రాం ప్రారంభంపై సన్నాహక సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం అమలు తీరు తెన్నులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాస్థాయిలోని అన్ని శాఖల్లోని కింది స్థాయి ఉద్యోగుల నుంచే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని సూచించారు. నిరక్షరాస్యులైన సిబ్బందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో ప్రత్యేక అక్షరాస్యత తరగతులు ఏర్పాటు చేయాలని, ఇందుకు అధికారులు అంతా ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. గుర్తించిన నిరక్షరాస్యులకు ప్రేరణ కల్పిస్తూ వారికి చదవడం, రాయడం సంఖ్యా పరిజ్ఞానం కల్పించేలా చూడాలన్నారు. సమష్టి కృషితోనే అక్షరాస్యత సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, వయోజన విద్య ఉపసంచాలకులు ఏం.జయశంకర్, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, డిపిఓ రవీందర్, డిఆర్డిఓ శ్రీధర్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఎన్‌వైకే కోఆర్డినేటర్ వెంకట రాంబాబు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, పరిశ్రమల శాఖ ఇన్‌స్పెక్టర్ మధులత తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ రైల్వే ముఖచిత్రాన్ని

# బీజేపీ మోడీ ప్రభుత్వం మార్చింది

**- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** భారతదేశ రైల్వే ముఖచిత్రాన్ని కేంద్రంలోని బీజేపీ మోడీ ప్రభుత్వం మార్చిందని, అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ఎయిర్ పోర్ట్‌లకు దీటుగా 554 రైల్వే స్టేషన్‌ల పునరాభివృద్ధి జరుగుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుగు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా చేపడుతున్న రైల్వే స్టేషన్ల, రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్ నిర్మాణ అభివృద్ధి పనులను దేశ ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. ప్రధాని మోడీ వర్చువల్‌గా జమ్మికుంట మండలంలోని తనుగుల, విలాసాగర్ అండర్ పాస్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుగు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌ల నిర్మాణం కోసం దాదాపు రూ.41వేల కోట్ల నిధులు కేటాయించారని, జమ్మికుంట మండలంలోని తనగుల-విలాసాగర్ అండర్ పాష్ పనులు నాలుగున్నర కోట్లతో నిర్మాణం జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే అధికారి మనోజ్ కుమార్ గుప్తా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, నియోజకవర్గ కన్వీనర్ మాడ గౌతమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు సంపెల్లి సంపత్‌రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడీ మల్లేష్, ఇళ్ళందకుంట మండల అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, హుజురాబాద్ మండల అధ్యక్షుడు రాముల కుమార్, ఇళ్ళంద కుంట వైస్ ఎంపీపీ ఆరెల్లి జోష్న శ్రీనివాస్, గంద్రపల్లి ఎంపీటీసీ తోట కవిత లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

